

ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## ఏడవ అధ్యాయము

## విజ్ఞాన యోగము ..!

**ఓం మయ్యాసక్తమనాః పార్థ!**
**యోగం యుఞ్జన్మదాశ్రయః ।**
**అసంశయం సమగ్రం మాం**
**యథా జ్ఞాస్యసి తచ్ఛృణు ॥**

**1 (281)**

ఓ పార్థ! నాయందు ఆసక్తి కలిగిఉండు, నన్నే ఆశ్రయించి యోగాన్ని అభ్యసిస్తూఉండు(ఆచరింపుము) నిస్సందేహ





ముగా (సంపూర్ణముగా) నన్ను ఏ విధంగా తెలుసుకొనగలవో దానిని నేను చెబుతాను. శ్రద్ధతో విను.

**ఓం జ్ఞానం తే ఽహం సవిజ్ఞానం**
**ఇదం వక్ష్యామ్యశేషత: ।**
**యద్జ్ఞాత్వా నేహ భూయో ఽన్యత్**
**జ్ఞాతవ్యమవశిష్యతే ॥ 2 (282)**

ఓ అర్జునా ! దేనిని తెలిసికొనినచో మరల ఈ ప్రపంచమున తెలుసుకొన దగినది మరియొకటి మిగిలి ఉండదో అట్టి అనుభవ సహితమగు జ్ఞానమును సంపూర్ణముగా నీకు చెప్పెదను.

**ఓం మనుష్యాణాం సహస్రేషు**
**కశ్చిద్యతతి సిద్ధయే ।**







**యతతామపి సిద్ధానాం**
**కశ్చిన్మాం వేత్తి తత్త్వత: ॥**
**3 (283)**

ఓ పార్థ! :- అనేక వేల మంది మనుష్యులలో ఏ ఒకానొకడు మాత్రమే మోక్ష సిద్ధికి ప్రయత్నించుచున్నాడు. ఆవిధంగా ప్రయత్నించుచున్న వారైన అనేక మందిలో ఏ ఒకానొకడు మాత్రమే నన్ను వాస్తవముగా తెలుసుకొనగలుగుచున్నాడు.

**ఓం భూమిరాపోఽనలో వాయు:**
**ఖం మనో బుద్ధిరేవ చ ।**
**అహంకార ఇతీయం మే**
**భిన్నా ప్రకృతిరష్టధా ॥ 4 (284)**







ఓ అర్జునా!:- భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము ఇవే నా ప్రకృతి ఎనిమిది (8) విధాలుగా (మాయ) విభజింపబడి ఉన్నది.

**ఓం అపరేయమితస్త్వన్యాం**
**ప్రకృతిం విద్ధి మే పరామ్ ।**
**జీవభూతాం మహాబాహో!**
**యయేదం ధార్యతే జగత్ ॥**

**5 (285)**

గొప్ప బాహువులు గల ఓ అర్జునా!:- ఇది అపరాప్రకృతి చాలా అల్పమైనది. దీని కంటే వేరైన ప్రకృతి మరొకటి ఉన్నది. దానినే పరాప్రకృతి అంటారు. ఈ జగత్ అంతా ధరించినదియు, జీవ రూపమైనదియుగు మరియొక పరా







ప్రకృతిని శ్రేష్టమైనదానిగా తెలుసుకొనుము.

**ఓం ఏతద్యోనీని భూతాని**
**సర్వాణీత్యుపధారయ ।**
**అహం కృత్స్నస్య జగత:**
**ప్రభవ: ప్రళయస్తథా ॥ 6 (286)**

ఓ అర్జునా !;:- జడ, చేతనములగు సమస్త భూతములు ఈ రెండు విధములగు పర,అపర ప్రకృతుల వలనే కలుగుచున్నవని తెలుసుకొనుము. ఈ రెండు ప్రకృతుల ద్వారా నేనే ఈ సమస్త ప్రపంచం యొక్క సృష్టి, లయాలకు, కారణ భూతుడనై (వినాశముకై) ఉన్నాను.

**ఓం మత్త: పరతరం నాన్యత్**
**కిఞ్చిదస్తి ధనంజయ! ।**

నీకు విజయమును చేకూర్చునది సత్యము





**మయి సర్వమిదం ప్రోతం**

**సూత్రే మణిగణా ఇవ ॥ 7 (287)**

ఓ ధనంజయా,! నాకంటే వేరుగా శ్రేష్ఠమైనది మరియొకటి లేనేలేదు. దారము నందు మణులు లాగా ఈ ప్రపంచం అంతా నాయందే గ్రుచ్ఛబడి ఉంది. (కూర్చబడినది)

**ఓం రసోఽహమప్సు కౌన్తేయ!**

**ప్రభాస్మి శశిసూర్యయో: ।**

**ప్రణవ స్సర్వవేదేషు**

**శబ్ద: ఖే పౌరుషం నృషు ॥**

**8 (288)**

ఓ అర్జునా!:- నేను జలము నందు రుచియు, చంద్రుడు, సూర్యుడు యందు కాంతిని, సమస్త వేదములందు ఓంకార

మును, ఆకాశము నందు శబ్దమును పురుషులలో పౌరుష
మును(పరాక్రమమును) నేనే అయి ఉన్నాను.

**ఓం పుణ్యో గన్ధః పృథివ్యాం చ**
**తేజశ్చాస్మి విభావసౌ ।**
**జీవనం సర్వభూతేషు**
**తపశ్చాస్మి తపస్విషు ॥ 9 (289)**

ఓ అర్జునా! నేను భూమి యందు సుగంధమును (పరిమ
ళంను) అగ్ని యందు తేజస్సును(ప్రకాశం) సర్వజీవుల
యందు ప్రాణమును (ఆయువును) తపస్సులలో తపస్సు
ను నేనే అయి ఉన్నాను.

**ఓం బీజం మాం సర్వభూతానాం**
**విద్ధి పార్థ! సనాతనమ్ ।**







**బుద్ధిర్బుద్ధిమతామస్మి**
**తేజ స్తేజస్వినామహమ్ ॥**

**10 (290)**

ఓ పార్ధ !సర్వ భూతములకు సనాతనమైన భీజమును నేనే అయి ఉన్నాను. బుద్ధి మంతులలో బుద్ధిని నేను అయి ఉన్నాను. ధీరుల యొక్క ధైర్యమును నేనే అయి ఉన్నాను. (తేజస్సులలో తేజస్సును)

**ఓం బలం బలవతాం చాహం**
**కామరాగవివర్జితమ్ ।**
**ధర్మావిరుద్ధో భూతేషు**
**కామోఽస్మి భరతర్షభ! ॥**

**11 (291)**







ఓ పార్థ !:–నేను సర్వభూతాల బలవంతుడి యొక్క ఆశను అనురాగం లేని బలమును ప్రాణుల యందు ధర్మమునకు వ్యతిరేకము (విరుద్ధము) కాని కోరికయు అయి ఉన్నాను.

**ఓం యే చైవ సాత్త్వికా భావా**
**రాజసాస్తామసాశ్చ యే ।**
**మత్త ఏవేతి తాన్విద్ధి**
**న త్వహం తేషు తే మయి ॥**

**12 (292)**

ఓ అర్జునా!:– సత్వ రజ తమో గుణములచే కలిగిన పదార్థములు ఏవి ఏవి కలవో అవి నా వలనే కలిగినవి అని తెలుసుకొనుము. అయితే నేను వాని యందు లేను. అవి నాయందు ఉన్నవని తెలుసుకొనుము.







ఓం త్రిభిర్గుణమయైర్భావై:
ఏభిస్సర్వమిదం జగత్ ।
మోహితం నాభిజానాతి
మామేభ్య: పరమవ్యయమ్ ॥
13 (293)

ఓ అర్జునా!:- ఈ ప్రపంచం అంతా మూడు గుణాల వికారముల చేత మోహానికి గురైనది. నేను గుణాలకు అతీతుణ్ణి. ఏ వికారాలు లేని వాడినని నన్ను తెలుసుకోలేకపోతుంది ఈ ప్రపంచం.

ఓం దైవీ హ్యేషా గుణమయీ
మమ మాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యన్తే

**మాయామేతాం తరన్తి తే ॥**

**14 (294)**

ఓ పార్థ !:-మాయ దైవసంబంధమైనది. మూడు గుణాల తో కూడుకొని యున్నది. ఈ నాయొక్క మాయను దాటటం కష్టసాధ్యమైనది. అయినను ఎవరైతే నన్ను శరణు పొందు చున్నారో వారు ఈ మాయను దాటి వేయకలుగుచున్నారు.

**ఓం న మాం దుష్కృతినో మూఢాః**
**ప్రపద్యన్తే నరాధమాః ।**
**మాయయాఽపహృతజ్ఞానా**
**ఆసురం భావమాశ్రితాః ॥**

**15 (295)**

అర్జునా!:- పాపం చేయు వారు బుద్ధిహీనులు(మూఢులు)

నీచులు, రాక్షస స్వభావము కలవారు అజ్ఞానులు. వారి జ్ఞానాన్ని మాయ అపహరించినది. అందుకే మనుజులు నన్ను పొందలేరు.

**ఓం చతుర్విధా భజన్తే మాం**
**జనాస్సుకృతినో ఽర్జున! ।**
**ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ**
**జ్ఞానీ చ భరతర్షభ! ॥ 16 (296)**

ఓ భరతవంశ శ్రేష్టడువగు ఓ అర్జునా!:- ఆపదయందు ఉన్నవాడు భగవంతుడిని తెలుసుకొన కోరువారు, ధనము ను అభిలషించువారును, ఆత్మజ్ఞానం కలవాడును అయిన ఈనలుగురును పుణ్యాత్ములయిన మనుజులు నన్ను సేవిం చు చున్నారు. వారే (ఆర్తులు, జిజ్ఞాసువు, అర్థార్థి, జ్ఞాని)





**ఓం తేషాం జ్ఞానీ నిత్యయుక్త:**
**ఏకభక్తిర్విశిష్యతే ।**
**ప్రియో హి జ్ఞానినో౽త్యర్థం**
**అహం స చ మమ ప్రియ: ॥**

**17 (297)**

ఓ అర్జునా!:- ఆనలుగురిలో నిత్యము పరమాత్మతో కూడి యుండు వాడును ఒక్క పరమాత్మ యందే భక్తి కలవాడు అగు జ్ఞాని శ్రేష్టుడగుచున్నాడు. అట్టి జ్ఞానికి నేను అత్యంత మిక్కిలి ఇష్టమైనవాడను అతడు నాకు మిగుల ఇష్టుడు.

**ఓం ఉదారాస్సర్వ ఏవైతే**
**జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్ ।**







**ఆస్థితస్స హి యుక్తాత్మా**
**మామేవానుత్తమాం గతిమ్ ॥**
**18 (298)**

ఓ అర్జునా !:–వీళ్ళందరూ ఉదార స్వభావులు. మంచివారే కాని వారిలో జ్ఞాని సాక్షాత్తు నేనే అని నా అభిప్రాయం. ఎందుకంటే అతడు నాయందే మనస్సును స్థిరముగా నెల కొల్పి నన్నే సర్వోత్తమమైన ప్రాప్యస్థానముగా నిశ్చయించి (గమ్యంగా) ఆశ్రయించుకొని ఉన్నాడు.

**ఓం బహూనాం జన్మనామన్తే**
**జ్ఞానవాన్మాం ప్రపద్యతే ।**
**వాసుదేవస్సర్వమితి**
**స మహాత్మా సుదుర్లభః ॥**
**19 (299)**





ఓ అర్జునా!:- అనేక జన్మల యొక్క అంతమున (చివరగా) మనుజుడు అంతా వాసుదేవుడే అనే జ్ఞానాన్ని సద్బుద్ధి కలిగి నన్ను పొందుచున్నాడు. అలాంటి మహాత్ముడు లోకములో చాలా అరుదుగా ఉంటాడు.

**ఓం కామైస్తైస్తైర్హృతజ్ఞానా:**
**ప్రపద్యన్తే ఽ న్యదేవతా: ।**
**తం తం నియమమాస్థాయ**
**ప్రకృత్యా నియతాస్స్వయా ॥**

**20 (300)**

ఓ పార్థ! కొందరు కోరికలకు వశపడి వివేకాన్ని కోల్పోతారు. దానికి కారణం వారి స్వభావమే. అలాంటి వివేకశూన్యులు అన్యదేవతలను వేరే దేవతలను ఉపాసిస్తూ ఆయా విధులను అనుసరిస్తూ ఉంటారు.

**ఓం యో యో యాం యాం తనుం భక్త:**
**శ్రద్ధయార్చితు మిచ్ఛతి ।**
**తస్య తస్యాచలాం శ్రద్ధాం**
**తామేవ విదధామ్యహమ్ ॥ 21 (301)**

ఓ అర్జునా! ఎవడు ఏ దేవతనైనా భక్తితో ఆరాధించే అతడు విశ్వాసంతో చేసే ఆపూజకు కావలసిన అచంచలమైన శ్రద్ధను వాని వానికి నేనే స్థిరముగా కలుగచేయుచున్నాను.

**ఓం స తయా శ్రద్ధయా యుక్త:**
**తస్యారాధన మీహతే ।**
**లభతే చ తత: కామాన్**
**మయైవ విహితాన్హితాన్ ॥ 22 (302)**







ఓ అర్జునా! శ్రద్ధావంతుడైన కామ్య భక్తుడు దేవతా మూర్తి ని అర్ధిస్తాడు (ఆరాధిస్తాడు) ఆరాధన ఫలాన్ని ఆదేవత నుండే పొందుతాడు. వాస్తవానికి ఆఫలాన్ని (ఫలితమును) ఇచ్చేది నేనే అయి ఉన్నాను.

**ఓం అన్తవత్తు ఫలం తేషాం**
**తద్భవత్యల్పమేధసామ్ ।**
**దేవాన్దేవయజో యాన్తి**
**మద్భక్తా యాన్తి మామపి ॥**

**23 (303)**

ఓ పార్థ! అల్పబుద్ధి కల వాళ్ళు అనిత్య ఫలమును పొందుతారు. దేవతలను ఆరాధించే (పూజించే) వాళ్ళు దేవతల ను పొందుతారు. నన్ను పూజించువారు నా భక్తులు నన్నే పొందు చున్నారు.







**ఓం అవ్యక్తం వ్యక్తిమాపన్నం**
**మన్యన్తే మామబుద్ధయః ।**
**పరం భావ మజానన్తో**
**మమావ్యయ మనుత్తమమ్ ॥**

**24 (304)**

ఓ పార్థ!:- నా స్వరూపము నాశరహితమైనది,మహోన్నత మైనది,ఉత్కృష్టమైనదని, నా స్వరూపం తెలియని అవివేకులు బుద్ధి హీనులు అవ్యక్తరూపుడగు నన్ను పాంచభౌతిక దేహ మును పొందిన వానినిగా తలంచుచున్నారు. (భావిస్తున్నారు).

**ఓం నాహం ప్రకాశస్సర్వస్య**
**యోగమాయా సమావృతః ।**





**మూఢోఽయం నాభిజానాతి**
**లోకో మా మజమవ్యయమ్ ॥**
**25 (305)**

ఓ అర్జునా!:- యోగమాయచేత బాగుగా కప్పబడి ఉండుటచే నేను అందరికిని కనిపించను. అవివేకులగు ఈ మనుజులు నన్ను పుట్టుక లేని వానిగాను నాశరహితుని గాను నన్ను తెలుసుకోలేరు.

**ఓం వేదాహం సమతీతాని**
**వర్తమానాని చార్జున! ।**
**భవిష్యాణి చ భూతాని**
**మాం తు వేద న కశ్చన ॥**
**26 (306)**







ఓ అర్జునా!:– నేను భూత భవిష్య వర్తమాన కాలము యందలి ప్రాణులందరిని ఎరుగుదును. నన్ను మాత్రం ఎవ్వడును తెలుసుకోలేరు.

**ఓం ఇచ్ఛాద్వేషసముత్థేన**
**ద్వంద్వమోహేన భారత! ।**
**సర్వభూతాని సమ్మోహం**
**సర్గే యాన్తి పరన్తప! ॥**

**27 (307)**

శత్రువులను తపింపచేయు ఓ పరంతపా!:– పుట్టుకతోనే సర్వ ప్రాణులు సుఖదుఃఖాలతో మోహములో కూరుకు పోతున్నాయి. ఓ భారత ఈ మోహానికి రాగద్వేషాలే కారణం.







ఓం యేషాం త్వన్తగతం పాపం
జనానాం పుణ్యకర్మణామ్ ।
తే ద్వంద్వమోహనిర్ముక్తా
భజన్తే మాం దృఢవ్రతాః ॥
28 (308)

అర్జునా!:– పుణ్యకార్యాలు చేసే వాళ్ళు పాపాలను పోగొట్టు కొంటారు. స్థిరమైన జ్ఞానాన్ని పొందుతారు. రాగద్వేషాల మోహాము నుండి విడిపడి ధృడవ్రతులై నన్ను సేవించు చున్నారు.

ఓం జరామరణమోక్షాయ
మామాశ్రిత్య యతన్తి యే ।
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నం

**అధ్యాత్మం కర్మచాఖిలమ్ ॥**

**29 (309)**

ఓ అర్జునా!:– జననము, మరణము లేకుండా చేసుకోవాలని భక్తులు నన్ను ఆశ్రయించుకొని భక్తి చేస్తారు. వాళ్ళు బ్రహ్మమును ప్రత్యగాత్మను సమస్తమైన కర్మను ఆ బ్రహ్మమే యని తెలుసుకొంటారు.

**ఓం సాధిభూతాధిదైవం మాం**
**సాధియజ్ఞం చ యే విదు: ।**
**ప్రయాణకాలే ఽపి చ మాం**
**తే విదుర్యుక్తచేతస: ॥**

**30 (310)**

ఓ అర్జునా! అది భూతం, అది దైవం, అది యజ్ఞం నేనే, ఇలా నన్ను ఎవరు అర్థం చేసుకున్నవాళ్ళు మరణకాలంలో

కూడా నాయందే మనస్సును ఉంచి నన్ను తెలుసు కుంటారు.

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు, బ్రహ్మ విద్యా యాం, యోగశాస్త్రే, శ్రీ కృష్ణార్జున సంవాదే విజ్ఞాన యోగో నామ సప్తమోధ్యాయః



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## ఎనిమిదవ అధ్యాయము

## అక్షరపరబ్రహ్మ యోగము ..!

ఓం కింతద్బ్రహ్మ? కి మధ్యాత్మం?
కిం కర్మ పురుషోత్తమ! ।
అధిభూతం చ కిం? ప్రోక్తం
అధిదైవం కిముచ్యతే ॥ 1 (311)

ఓం అధియజ్ఞః కథం కోఽత్ర
దేహే ఽస్మిన్మధుసూదన! ।







**ప్రయాణకాలేచ కథం**
**జ్ఞేయోఽసి నియతాత్మభి: ॥**
**2 (312)**

ఓ పురుషశ్రేష్టుడవగు ఓ కృష్ణా! ఆబ్రహ్మము ఏమిటి? అధ్యాత్మము ఎట్టిది ? కర్మమనగా ఏమి? అది భూతము ఎటు వంటిది? అది దైవము ఎలాంటిది? అది యజ్ఞము అనగా ఏమి ? మనో నిగ్రహము కలవారు మరణ కాలమున బ్రహ్మమును ఎలా తెలుసుకొంటారు?

**ఓం అక్షరం బ్రహ్మ పరమం**
**స్వభావోఽధ్యాత్మముచ్యతే ।**
**భూతభావోద్భవకరో**
**విసర్గ: కర్మసంజ్ఞిత: ॥ 3 (313)**





శ్రీ భగవాన్ చెప్పెను;- అర్జునా! నాశరహితమైనదే బ్రహ్మము అనబడును. ప్రత్యగాత్మ భావముఅధ్యాత్మమని చెప్పబడును. సర్వభూతములను ఉత్పత్తిని కలుగజేయుత్యాగపూర్వకమైన క్రియ కర్మ అను పేరు కలిగి ఉన్నది.

**ఓం అధిభూతం క్షరోభావ:**
**పురుషశ్చాధిదైవతమ్ ।**
**అధియజ్ఞోఽహమేవాత్ర**
**దేహే దేహభృతాం వర! ॥**

**4 (314)**

దేహధారులలో శ్రేష్టుడవైన ఓ అర్జునా!;- నశించు పదార్థము అది భూతము అని అనబడును. విరాట పురుషుడు లేక హిరణ్యగర్భుడే అది దైవము అనబడును. ఈదేహమందు నేనే(పరమాత్మయే) అది యజ్ఞుడు అనబడును.







**ఓం అన్తకాలే చ మామేవ**
**స్మరన్ముక్త్వా కలేబరమ్ ।**
**యః ప్రయాతి స మద్భావం**
**యాతి నాస్త్యత్ర సంశయః ॥**

**5 (315)**

ఓ అర్జునా!:- ఎవ్వడు మరణ కాలమునందు కూడా నన్నే స్మరించుచు శరీరమును విడిచిపోవుచున్నాడో అతడు నా స్వరూపమును పొందుచున్నాడు. ఈ విషయములో సందేహము అవసరం లేదు.

**ఓం యం యం వాఽపి స్మరన్భావం**
**త్యజత్యన్తే కలేబరమ్ ।**
**తం తమేవైతి కౌన్తేయ!**







**సదా తద్భావభావిత: ॥**
**6 (316)**

ఓ అర్జునా !:-ఎవ్వరు మరణ కాలమున యే యే భావమును చింతిస్తూ తలుస్తూ దేహమును విడిచి పెడుతాడో వాడు ఆభా వాన్నే పొందుతాడు. ఎందుకంటే ఆభావమునే తలుస్తూ ఆయా రూపమును పొందుచున్నాడు కనుక.

**ఓం తస్మాత్సర్వేషు కాలేషు**
**మామనుస్మర యుధ్య చ ।**
**మయ్యర్పితమనోబుద్ధి:**
**మామే వైష్యస్యసంశయ: ॥**
**7 (317)**

అర్జునా !;-అందుచేత సర్వకాలముల యందు సర్వావస్థల యందు నన్నే స్మరిస్తూ యుద్ధమును కూడా చేయుము. ఈ

ప్రకారముగా నాయందు సమర్పించబడిన మనోబుద్ధులు కలవాడవైనచో నీవు నన్నే పొందగలవు. ఇక్కడ ఏ సందేహము (సంశయము) లేదు

**ఓం అభ్యాసయోగయుక్తేన**
**చేతసా నాన్యగామినా ।**
**పరమం పురుషం దివ్యం**
**యాతి పార్థానుచింతయన్ ॥**

**8 (318)**

ఓ అర్జునా!:- మనస్సు అభ్యాసయోగములోనే ఉండాలి. పరమాత్మను విడిచి ఇతరత్రా పోకూడదు. పరమేశ్వరుని తదేకంగా చింతించాలి. అలా చేస్తే దివ్యమైన పురుషోత్తము డిని మనుజుడు పొందుతాడు.







**ఓం కవిం పురాణమనుశాసితారం**
**అణోరణీయాంసమనుస్మరేద్య: ।**
**సర్వస్య ధాతారమచింత్యరూపం**
**ఆదిత్యవర్ణం తమస: పరస్తాత్ ॥**
**9 (319)**

ఓ అర్జునా !:–ఆ పరమ పురుషుడు కవి పురాతనుడు, శాసిం చేవాడు అణువు కంటే చిన్నవాడు సర్వమునకు ఆధారమైనవాడు ఊహకు అందని వాడు ఆదిత్య రూపుడు తమస్సుకు (చీకటికి) ఆవలి వాడు అట్టి పురుషున్ని స్మరిం చేవాడు అతన్నే పొందుతాడు.

**ఓం ప్రయాణకాలే మనసాఽచలేన**
**భక్త్యా యుక్తో యోగబలేన చైవ ।**







**భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్**
**స తం పరం పురుషముపైతిదివ్యమ్ ॥**

**10 (320)**

ఓ అర్జునా!:– మరణ సమయంలో మనస్సు నిశ్చలంగా ఉండాలి. భక్తి భావంతో ఉండాలి, యోగ బలంతో ఉండాలి, భ్రూమధ్యంలో ప్రాణాలను చక్కగా నిలపాలి. దివ్యమైన సర్వోత్తముడగు ఆ పరబ్రహ్మమును పొందాలి.

**ఓం యదక్షరం వేదవిదో వదన్తి**
**విశన్తి యద్యతయో వీతరాగాః ।**
**యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి**
**తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే ॥**

**11 (321)**

ఓ అర్జునా!:- పరమపదం ఏమిటో నీకు సంగ్రహముగా చెబుతాను. వేద విధులు దానిని అక్షరం అంటారు. రాగరహితులైన యతి పురుషులు దానిలోనే ప్రవేశిస్తారు. దానిని ఆశించే బ్రహ్మ చర్యాన్ని పాటిస్తూ ఉంటారు.

**ఓం సర్వద్వారాణి సంయమ్య**
**మనో హృది నిరుధ్య చ ।**
**మూర్ధ్న్యాధాయాత్మన: ప్రాణం**
**ఆస్థితో యోగధారణామ్ ॥**

**12 (322)**

అర్జునా!:-ఇంద్రియ ద్వారములన్ని మూసివేస్తాడు. మనస్సును హృదయంలో నిలుపుతాడు. ప్రాణాన్ని శిరస్సులో ఉంచుతాడు. యోగధారణను అవలంబిస్తాడు.







**ఓం ఓమిత్యేకాక్షరం బ్రహ్మ**
**వ్యాహరన్మామనుస్మరన్ ।**
**యః ప్రయాతి త్యజన్దేహం**
**స యాతి పరమాం గతిమ్ ॥**

**13 (323)**

ఓ అర్జునా!:- బ్రహ్మ వాచకమైన ఓంకారాన్ని ఉచ్ఛరిస్తూ నన్నే స్మరిస్తూ దేహాన్ని విడిచిపెట్టిన వాడు ఉత్తమగతిని పొందుతాడు.

**ఓం అనన్యచేతాస్సతతం**
**యో మాం స్మరతి నిత్యశః ।**
**తస్యాహం సులభః పార్థ!**







**నిత్యయుక్తస్య యోగిన: ॥**

**14 (324)**

ఓ అర్జునా! నన్ను పొందటానికి సులభమైన ఉపాయము చెపుతున్నాను విను. మనస్సులో మరొక ధ్యాస (ఆలోచన) ఉండకూడదు. నిరంతరం నన్నే స్మరించాలి. ఎల్లప్పుడు యోగనిష్ఠలో ఉండాలి. అట్టి భక్తుడు నన్ను సులభంగా పొందు చున్నాడు.

**ఓం మాముపేత్య పునర్జన్మ**
**దు:ఖాలయమశాశ్వతమ్ ।**
**నాప్నువన్తి మహాత్మాన:**
**సంసిద్ధిం పరమాం గతా: ॥**

**15 (325)**

ఓ అర్జునా !:–సర్వోత్తమమైన మోక్షమును పొందిన మహా
త్ములు నన్ను పొందినవారై మరల దుఃఖనిలయమై అనిత్య
మైనట్టి జన్మను ఎన్నటికిని పొందనేరడు.

**ఓం ఆబ్రహ్మభువనాల్లోకాః**
**పునరావర్తినో ఽర్జున! ।**
**మాముపేత్య తు కౌన్తేయ!**
**పునర్జన్మ న విద్యతే ॥ 16 (326)**

ఓ కౌంతేయ! అర్జునా!:– నన్ను పొందిన వారు మాత్రం
తిరిగి పుట్టరు. బ్రహ్మలోకంతో సహ ఏ లోకానికి వెళ్ళినా,
వాళ్ళు తిరిగి జన్మనెత్తవలసిందే

**ఓం సహస్రయుగపర్యన్తం**
**అహర్యద్బ్రహ్మణో విదుః ।**





**రాత్రిం యుగసహస్రాన్తాం**

**తే ఽహోరాత్రవిదో జనాః ॥**

**17 (327)**

ఓ అర్జునా! రాత్రింబవళ్ళు బ్రహ్మకు కూడా ఉన్నాయి. వెయ్యి మహాయుగాలు బ్రహ్మకు పగలు, వెయ్యి మహాయుగాలు బ్రహ్మకు రాత్రి బ్రహ్మదేవుని రాత్రింబవళ్ళు తెలిసిన వారు ఇలా చెబుతున్నారు.

**ఓం అవ్యక్తాద్వ్యక్తయస్సర్వాః**

**ప్రభవన్త్యహరాగమే ।**

**రాత్ర్యాగమే ప్రలీయన్తే**

**తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥ 18 (328)**

ఓ అర్జునా!:- బ్రహ్మదేవుని పగలు ప్రారంభం కాగానే అవ్యక్త మునుండి సమస్త చరాచర వస్తువులు భూతజాల

మంతా వ్యక్త మవుచున్నవి. (పుట్టుచున్నవి) మళ్ళీ రాత్రి ప్రారంభం కాగానే వ్యక్తమైనదంత అవ్యక్తములో లీనమవు చున్నవి.

**ఓం భూతగ్రామస్స ఏవాయం**
**భూత్వా భూత్వా ప్రలీయతే ।**
**రాత్ర్యాగమే ఽవశః పార్థ!**
**ప్రభవత్యహరాగమే ॥ 19 (329)**

ఓ అర్జునా !:-ఈ భూతకోట్లు ప్రాణి సమూహము పూర్వం ఉన్నదే. కర్మకు పరాధీనమై పుట్టి పుట్టి బ్రహ్మ దేవుని రాత్రి రాగానే విలీనమైపోతున్నాయి. బ్రహ్మ దేవుని పగలు కాలం రాగానే తిరిగి పుట్టుచున్నవి.

**ఓం పరస్తస్మాత్తు భావోఽన్యో**







వ్యక్తోఽవ్యక్తాత్సనాతనః ।
యస్స సర్వేషు భూతేషు
నశ్యత్సు న వినశ్యతి ॥ 20 (330)

ఓ అర్జునా!:– అవ్యక్త స్వరూపుడైన పరమాత్మ అవ్యక్తము కంటే అన్యమైన వారు శ్రేష్ఠమైన వారు, ఇంద్రియాలకు వ్యక్తము కాని వారు పురాతనుడు సర్వప్రాణులు నశిస్తున్నా తాను మాత్రం నశించడు.

ఓం అవ్యక్తో ఽ క్షర ఇత్యుక్తః
తమాహుః పరమాం గతిమ్ ।
యం ప్రాప్య న నివర్తన్తే
తద్ధామ పరమం మమ ॥
21 (331)







ఓ అర్జునా!:- పరమాత్మ అవ్యక్తులు, అక్షరులు అతడే సర్వ జీవులకు పరమగతి అతనిని పొందిన వారు తిరిగి జన్మకు రారు. ఆపరందామము శ్రేష్టమైన స్థానము నాదే అయి ఉన్నది.

**ఓం పురుషస్స పర: పార్థ!**
**భక్త్యా లభ్యస్త్వనన్యయా ।**
**యస్యాన్తస్స్థాని భూతాని**
**యేవ సర్వమిదం తతమ్ ॥**

**22 (332)**

ఓ అర్జునా!:- ఈ ప్రాణి కోట్లు అన్నియు అతని యందే ఉన్నాయి. ఈ ప్రపంచమంతా అతని చేతనే పరివ్యాప్తం అయి ఉన్నది. అట్టి పురుషోత్తముడు అనన్య భక్తి చేత మాత్ర మే లభిస్తాడు.







**ఓం యత్ర కాలే త్వనావృత్తిం**
**ఆవృత్తిం చైవ యోగినః ।**
**ప్రయాతా యాన్తి తం కాలం**
**వక్ష్యామి భరతర్షభ! ॥**

**23 (333)**

భరతకుల శ్రేష్టుడగు ఓ అర్జునా!:– ఏ కాలమునందు మరణించిన యోగులు తిరిగి రారో ఏకాలములో గతించిన వారు తిరిగి జన్మిస్తారో ఆయా కాలముల యొక్క విశేషాల ను చెప్పు చున్నాను.

**ఓం అగ్నిర్జ్యోతిరహశ్శుక్లః**
**షణ్మాసా ఉత్తరాయణమ్ ।**
**తత్ర ప్రయాతా గచ్ఛన్తి**







**బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥**

**24 (334)**

ఓ అర్జునా!:- బ్రహ్మవేత్తలైన వారు అగ్ని, జ్యోతి, పగలు, శుక్లపక్షం ఆరునెలలు గల ఉత్తరాయణ మార్గంలో ప్రయాణించి బ్రహ్మమును పొందుతారు.

**ఓం ధూమో రాత్రి స్తథా కృష్ణః**
**షణ్మాసా దక్షిణాయనమ్ ।**
**తత్ర చాంద్రమసం జ్యోతిః**
**యోగీ ప్రాప్య నివర్తతే ॥**

**25 (335)**

ఓ అర్జునా!:- ఫలాశక్తి గల కర్మయోగి ధూమము, రాత్రి కృష్ణపక్షం ఆరునెలలు గల దక్షిణాయమార్గంలో ప్రయాణించి చంద్రకాంతి వంటి స్వర్గాన్ని పొంది తిరిగి జన్మిస్తారు.







ఓం శుక్లకృష్ణే గతీహ్యేతే
జగతశ్శాశ్వతే మతే ।
ఏకయా యాత్యనావృత్తిం
అన్యయాఽ ఽ వర్తతే పున: ॥

**26 (336)**

ఓ అర్జునా!:- శుక్లపక్షం, కృష్ణపక్షం ఈరెండు జగత్తులో శాశ్వతముగా ఉన్నాయి. ఒక దాని వల్ల జన్మరాహిత్యం జరిగితే మరొక దాని వల్ల (జన్మము) పునర్జన్మ ప్రాప్తిస్తుంది.

ఓం నైతే సృతీ పార్థ! జానన్
యోగీయు ముహ్యతి కశ్చన ।
తస్మాత్సర్వేషు కాలేషు







**యోగయుక్తో భవార్జున! ॥**

**27 (337)**

ఓ అర్జునా!:- ఈ రెండు మార్గాలను తెలిసిన వాడు మోహాము ను పొందడు. కాబట్టి అన్ని కాలాలలో యోగయుక్తుడవై ఉండుము.

**ఓం వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ**
**దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।**
**అత్యేతి తత్సర్వమిదం విదిత్వా**
**యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥**

**28 (338)**

ఓ అర్జునా!:- యోగి అయినవాడు దీనిని తెలుసుకొని





వేదము లందు యజ్ఞములందు, దానములందను తపస్సు లందును ఏపుణ్య ఫలము చెప్పబడి ఉన్నదో దాని ఫలము ను అతిక్ర మించుచున్నాడు. మరియు అనాది యగు సర్వో త్తమ పర బ్రహ్మ స్థానమును పొందుచున్నాడు.

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు, ఉపనిషత్సు ,బ్రహ్మ విద్యా యాం, యోగశాస్త్రే, శ్రీ కృషార్జున సంవాధే అక్షర పర బ్రహ్మ యోగో నామ అష్టమోధ్యాయ :



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## తొమ్మిదవ అధ్యాయము

## రాజవిద్యా రాజగుహ్య యోగము ..!

**ఓం ఇదం తు తే గుహ్యతమం**
**ప్రవక్ష్యామ్యనసూయవే ।**
**జ్ఞానం విజ్ఞానసహితం**
**యద్‌జ్ఞాత్వా మోక్ష్య సే ఉ_శుభాత్ ॥**

**1 (339)**

ఓ అర్జునా!:- నువ్వు అసూయ లేనివాడివి అందుకనే అతి రహస్యము, అనుభవ సహితమైన జ్ఞానాన్ని నీకు చెబుతు





న్నా ఇది అర్థమయితే సంసార బంధం నుండి బయటపడు తావు.

**ఓం రాజవిద్యా రాజగుహ్యం**
**పవిత్రమిదముత్తమమ్ ।**
**ప్రత్యక్షావగమం ధర్మ్యం**
**సుసుఖం కర్తుమవ్యయమ్ ॥**
**2 (340)**

ఇది రాజవిద్యా రాజగుహ్యం. ఇది పవిత్రం. ఉత్తమము ప్రత్యక్షంగా తెలియదగినది. (అనుభవించదగింది) ధర్మ రూప మైనది, అనుష్టించుటకు మిగుల సులభసాధ్యమైనది. నాశరహితమైనది అయి ఉన్నది.

**ఓం అశ్రద్దధానా: పురుషా**
**ధర్మస్యాస్య పరన్తప! ।**







**అప్రాప్య మాం నివర్తన్తే**
**మృత్యుసంసారవర్త్మని ॥**
**3 (341)**

ఓ అర్జునా ! ఓ పరంతప! ఈ ధర్మం విషయంలో శ్రద్ధ లేని వాళ్ళు నన్ను పొందలేరు. మృత్యురూపమైన జనన మరణాలలో పడి తిరుగుతూ ఉంటారు.

**ఓం మయా తతమిదం సర్వం**
**జగదవ్యక్తమూర్తినా ।**
**మత్స్థాని సర్వభూతాని**
**న చాహం తేష్వవస్థితః ॥**
**4 (342)**

ఓ అర్జునా! నేను అవ్యక్తుడుగా ఉన్నాను. ఈ జగత్ అంతా

నేనే వ్యాపించి ఉన్నాను. సర్వభూతాలు నాలోనే ఉన్నాయి. నేను వాటిలో లేను. (నాకు అవి ఆధారములు కావు)

**ఓం న చ మత్స్థాని భూతాని**
**పశ్య మే యోగమైశ్వరమ్ ।**
**భూతభృన్న చ భూతస్థో**
**మమాత్మా భూతభావన: ॥**

**5 (343)**

ఓ అర్జునా!:- భూతములు అన్నియు కూడా నాలో లేవు. నా యోగ మహిమను దర్శించు (చూడు) సర్వభూతాలను పుట్టించి భూతాలను పోషించే నా ఆత్మ భూతాలలో లేదు.

**ఓం యథా ఽఽ కాశస్థితో నిత్యం**
**వాయుస్సర్వత్రగో మహాన్ ।**

**తథా సర్వాణి భూతాని**

**మత్స్థానీత్యుపధారయ ॥**

**6 (344)**

ఓ అర్జునా!:- శ్రేష్ఠమైనది సర్వసంచారి అయిన గాలి ఎలా ఆకాశంలో ఉంటుందో అలాగే సర్వభూతాలు నాలోనే ఉంటాయి అని తెలుసుకో.

**ఓం సర్వభూతాని కౌన్తేయ!**

**ప్రకృతిం యాన్తి మామికామ్ ।**

**కల్పక్షయే పునస్తాని**

**కల్పాదౌ విసృజామ్యహమ్ ॥**

**7 (345)**

కౌంతేయ!:- ఈ సమస్త భూతాలు కల్పాంతము నందు నా ప్రకృతిలో కలిసి పోతాయి. అలా కలిసిపోయిన వాటిని







కల్పము మొదలు కాగానే తిరిగి నేనే సృష్టిస్తున్నాను

**ఓం ప్రకృతిం స్వామవష్టభ్య**

**విసృజామి పునః పునః ।**

**భూతగ్రామమిమం కృత్స్నం**

**అవశం ప్రకృతేర్వశాత్ ॥**

**8 (346)**

ఓ అర్జునా!:- ఈసమస్త భూత జాలము ప్రకృతి ఆధీనం కనుక అస్వతంత్రము. నేను నా ప్రకృతిని వశపరచుకొని ఈ భూత జాలమును అన్ని మళ్ళీ మళ్ళీ పుట్టిస్తూ ఉంటాను.

**ఓం న చ మాం తాని కర్మాణి**

**నిబధ్నన్తి ధనంజయ! ।**

**ఉదాసీనవదాసీనం**

నీకు విజయమును చేకూర్చునది సత్యము







**అసక్తం తేషు కర్మసు ॥**
**9 (347)**

ఓ ధనంజయా! నేను ఆ కర్మల యందు ఆసక్తి లేని వాడిని తటస్థంగా ఉండే వాడిని అందుచేత కర్మలు నన్ను బంధించవు.

**ఓం మయాఽధ్యక్షేణ ప్రకృతి:**
**సూయతే సచరాచరమ్ ।**
**హేతునానేన కౌన్తేయ!**
**జగద్విపరివర్తతే ॥ 10 (348)**

ఓ కౌంతేయ!:– నన్ను అధ్యక్షునిగా పెట్టుకొని ఈ చరాచర జగత్తును ప్రకృతి సృష్టిస్తూ ఉంది. ప్రపంచం నడవటానికి ఇదే కారణం.





**ఓం అవజానన్తి మాం మూఢా**
**మానుషీం తనుమాశ్రితమ్ ।**
**పరం భావమజానన్తో**
**మమ భూతమహేశ్వరమ్ ॥**

**11 (349)**

ఓ అర్జునా!:– నేను మానవ దేహంలో కనిపిస్తున్నా. వాస్తవానికి సర్వలోక మహేశ్వరుడిని నా ఉత్కృష్ట స్వరూపాన్ని తెలియని మూఢులు నన్ను అలక్ష్యం చేసి అవమానించుచున్నారు.

**ఓం మోఘాశా మోఘకర్మాణో**
**మోఘజ్ఞానా విచేతస: ।**
**రాక్షసీమాసురీం చైవ**







**ప్రకృతిం మోహినీం శ్రితాః ॥**

**12 (350)**

ఓ అర్జునా !:–ఈ అవివేకులు వ్యర్థమయిన ఆశ కలవారు. వ్యర్థమయిన జ్ఞానము కలవారు. వ్యర్థమయిన కర్మలు కలవారు. వ్యర్థమయిన బుద్ధిహీనులు అవుతారు. రాక్షస స్వభావముతో అసుర సంబంధంతో మోహములో కూరుకుపోతారు.

**ఓం మహాత్మానస్తు మాం పార్థ!**
**దైవీం ప్రకృతిమాశ్రితాః ।**
**భజన్త్యనన్యమనసో**
**జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥**

**13 (351)**







ఓ అర్జునా!:- మహాత్ములయితే దైవీ ప్రకృతిని ఆశ్రయించిన వారలై నన్ను సమస్త ప్రాణులకు, ఆధికారుణిగను నాశరహితుని గను తెలుసుకొని వేరొక దాని యందు మనస్సును ఉంచని వారలై నన్నే సేవించుచున్నారు.

**ఓం సతతం కీర్తయన్తో మాం**
**యతన్తశ్చ దృఢవ్రతాః ।**
**నమస్యన్త శ్చ మాం భక్త్యా**
**నిత్యయుక్తా ఉపాసతే ॥**

**14 (352)**

ఓ అర్జునా!:- ఏకాంత భక్తులు సదా నన్నే కీర్తిస్తుంటారు. నియమాలను పాటిస్తూ నాకోసం ప్రయత్నిస్తూ ధృడవ్రతునిష్టులై ఉంటారు. భక్తితో నాకుసమర్పిస్తుంటారు. నాయందే మనస్సు నిలిపి నన్నే సేవిస్తుంటారు.







**ఓం జ్ఞానయజ్ఞేన చాప్యన్యే**
**యజన్తో మాముపాసతే**
**ఏకత్వేన పృథక్త్వేన**
**బహుధా విశ్వతోముఖమ్**
**15 (353)**

ఓ అర్జునా!:- మరికొందరు జ్ఞానయజ్ఞం చేత సేవిస్తారు. కొందరు ఏక రూపంగాను, కొందరు భిన్న రూపం గాను, మరికొందరు అనేక రూపునిగా సర్వరూపుడనైన నన్ను ఉపాశిస్తూ ఉంటారు.

**ఓం అహం క్రతురహం యజ్ఞః**
**స్వధాహమహమౌషధమ్ ।**
**మన్త్రో౽హమహమేవాజ్యం**







**అహమగ్నిరహం హుతమ్ ॥**

**16 (354)**

ఓ అర్జునా!:- నేనే క్రతువు, యజ్ఞము నేనే, పిత్రుదేవతలకు ఇచ్చు అన్నము నేనే. (స్వధ) నేనే ఔషదమును. మంత్రము నేనే ఆజ్యము నేనే, అగ్ని నేనే, హోమ కర్మము నేనే.

**ఓం పితా ఽహమస్య జగతో**

**మాతా ధాతా పితామహః ।**

**వేద్యం పవిత్రమోంకారః**

**ఋక్సామ యజురేవ చ ॥**

**17 (355)**

ఈ జగత్తునకు నేనే తండ్రిని, తల్లిని, దాతను, తాతను, నేనే వేద్యమును నేనే, పుణ్యమును నేనే, ఓంకారమును నేనే,







యజుర్వేద, ఋగ్వేద, సామవేద వేదత్రయము నేనే.

**ఓం గతిర్భర్తా ప్రభుస్సాక్షీ**
**నివాసశ్శరణం సుహృత్ ।**
**ప్రభవః ప్రలయః స్థానం**
**నిధానం బీజమవ్యయమ్ ॥**

**18 (356)**

ఓ అర్జునా!:- సమస్తానికి నేను గతిని, భర్తను, ప్రభువును నేనే. నేనే సాక్షిని, నిలయం శరణ్యం నేనే. నేనే మిత్రుడిని, ఉత్పత్తి స్థితి లయ స్థానాలు నేనే. నేనే నిదానము, నేనే అవ్యయబీజమును అయి ఉన్నాను.

**ఓం తపామ్యహమహం వర్షం**
**నిగృహ్ణామ్యుత్సృజామి చ ।**

**అమృతం చైవ మృత్యుశ్చ**
**సదసచ్చాహమర్జున! ॥**
**19 (357)**

ఓ అర్జునా!:- నేను సూర్యున్నై తపించుచున్నాను. వర్షాన్ని ఆకాశంలో నిలుపు చున్నాను. మళ్ళీ కురిపిస్తున్నాను. అమృ తం నేనే, మృత్యువు నేనే , నేనే సత్తు, నేనే అసత్తు కూడా.

**ఓం త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా**
**యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే ।**
**తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోకం**
**అశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్ ॥**
**20 (358)**

ఓ అర్జునా!:– మూడు వేదముల అధ్యయనము చేసిన వారును  కర్మకాండను సకామ భావంతో ఆచరించు వారును సోమ పానం గావించిన వారును పాపకల్మషము తొలగిన వారు అయిన మనుజులు యజ్ఞంచే నన్ను పూజించి స్వర్గము కొరకై ప్రార్థించుచున్నారు. వారు మరణానంతరం పుణ్యఫలమగు దేవేంద్రలోకమును పొంది అట్టి స్వర్గమందు దివ్యములగు దేవభోగములను అనుభవించుచున్నారు.

**ఓం తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం**
**క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ।**
**ఏవం త్రయీధర్మమనుప్రపన్నా**
**గతాగతం కామకామా లభన్తే ॥**

**21 (359)**

పుణ్యము క్షీణించగానే తిరిగి మనుష్య లోకములో జన్మించు చున్నాడు. ఈ ప్రకారముగా వేదోక్త కర్మమును అనుష్టించి నట్టి ఆభోగాభిలాషులను రాకపోకడలను జనన మరణము లను పొందుచున్నారు.

**ఓం అనన్యాశ్చిన్తయన్తో మాం**
**యే జనా: పర్యుపాసతే ।**
**తేషాం నిత్యాభియుక్తానాం**
**యోగక్షేమం వహామ్యహమ్ ॥**

**22 (360)**

ఓ అర్జునా!:- ఎవ్వరు ఇతర ఆలోచనలు లేని వారై నన్ను గూర్చి మాత్రమే నిరంతరం , ఎడ తెగక ధ్యానించుచున్నారో ఎల్లప్పుడు నాయందే నిష్ఠ కలిగి ఉన్నారో అట్టి వారి యొక్క యోగక్షేమములను నేనే చూసుకుంటాను.

**ఓం యేఽప్యన్యదేవతా భక్తా**
**యజన్తే శ్రద్ధయాన్వితాః ।**
**తేఽపి మామేవ కౌన్తేయ!**
**యజన్త్యవిధిపూర్వకమ్ ॥**

**23 (361)**

ఓ కౌంతేయ!:– ఎవరు ఇతర దేవతలను ఆరాధించే భక్తులు, ఎవరు ఇతర దేవతలను శ్రద్ధతో ఆరాధించే భక్తులు కూడా వాస్తవానికి నన్నే ఆరాధిస్తున్నారు. కాకపోతే దారి తప్పి ఆరాధిస్తున్నారు.

**ఓం అహం హి సర్వయజ్ఞానాం**
**భోక్తా చ ప్రభురేవ చ ।**
**న తు మామభిజానన్తి**





**తత్త్వేనాతశ్చ్యవన్తి తే ॥**

**24 (362)**

ఓ అర్జునా!:– ఏల అనగా సర్వ యజ్ఞాలకు నేనే భోక్తను. ప్రభువును కూడా. నా తత్వాన్ని వాళ్ళు గుర్తించటం లేదు. అందుకే వారు దారి తప్పుచున్నారు.

**ఓం యాన్తి దేవవ్రతా దేవాన్**
**పితౄన్యాన్తి పితృవ్రతాః ।**
**భూతాని యాన్తి భూతేజ్యా**
**యాన్తి మద్యాజినోఽపి మామ్ ॥**

**25 (363)**

ఓ అర్జునా!:– దేవతలను ఆరాధించు వారు దేవతలను పొందుతారు. పితృపూజ చేసే వారు పితృదేవతలను పొందు తారు. భూతములను సేవించువారు భూతములను పొందు







తారు. నన్ను ఆరాధించేవారు నన్ను పొందుతారు.

**ఓం పత్రం పుష్పం ఫలం తోయం**
**యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।**
**తదహం భక్త్యుపహృతం**
**అశ్నామి ప్రయతాత్మన: ॥**
**26 (364)**

ఓ అర్జునా!:- ఆకు ఐనా, పండు ఐన ,జలము ఐనా, (నీరు) నాకు భక్తితో సమర్పిస్తే చాలు. అట్టి భక్తి కలవారు బుద్ధిగా సమర్పిస్తే దానిని నేను తృప్తిగా ఆరగిస్తున్నాను.

**ఓం యత్కరోషి యదశ్నాసి**
**యజ్జుహోషి దదాసి యత్ ।**
**యత్తపస్యసి కౌన్తేయ!**

**తత్కు రుష్వ మదర్పణమ్ ॥**

**27 (365)**

ఓ కౌంతేయ !:-నువ్వు ఏది చేసినను, తినినను, హోమం చేసినను, దానం చేసినను, తపస్సు చేసిననూ, అన్నింటిని నాకు అర్పించడం అలవర్చుకో.

**ఓం శుభాశుభఫలై రేవం**
**మోక్ష్యసే కర్మబన్ధనై: ।**
**సన్న్యాసయోగయుక్తాత్మా**
**విముక్తో మాము పైష్యసి ॥**

**28 (366)**

ఓ అర్జునా!:- కర్మ సమర్పణ భావంతో జీవిస్తే శుభాశుభ ఫలాలకు కారణమయిన కర్మ బంధం నుండి విముక్తిడివి

నీవు  అవుతావు .సన్యాస యోగ యుక్తుడవు అవుతావు. చివరికి నన్నే పొందుతావు.

**ఓం సమో ఽ హం సర్వభూతేషు**
**న మే ద్వేష్యో ఽ స్తి న ప్రియః ।**
**యే భజన్తి తు మాం భక్త్యా**
**మయి తే తేషు చాప్యహమ్ ॥**

**29 (367)**

ఓ అర్జునా!:- నేను సర్వ ప్రాణుల యందును సమముగా ఉండు వాన్ని. నాకు ఒకడు ద్వేషింప తగిన వాడు కాని మరి యొకడు అప్రియుడు కాని ఇష్టుడు కాని లేడు. ఎవ్వరు నాయందు భక్తి కలిగి సేవించుచున్నారో వాళ్ళు నాయందు నేను వారి యందు ఉంటాను.

**ఓం అపి చేత్సుదురాచారో**







భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మన్తవ్య:
సమ్యగ్వ్యవసితో హి స: ॥

**30 (368)**

ఓ అర్జునా!:- ఎంత దురాచారం కలవాడైనను అనన్య భక్తి చేత నన్ను సేవించిన వాడు ఆక్షణం నుండి అతడు సాధువే అని అనుకో. మంచి నిర్ణయం తీసుకున్నవాడు కదా.

ఓం క్షిప్రం భవతి ధర్మాత్మా
శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి ।
కౌన్తేయ! ప్రతిజానీహి
న మే భక్త: ప్రణశ్యతి ॥

**31 (369)**







ఓ అర్జునా!:- మంచి నిర్ణయం తీసుకున్న ఈ సాధువే తొందరగా శీఘ్రముగా ధర్మబుద్ధి గలవాడు అవుతాడు. నిత్య శాంతి శాశ్వత శాంతిని పొందుతాడు.ఓ అర్జునా "నా భక్తుడు చెడడు". అని ప్రతిజ్ఞ చేసి చెప్పుము.

**ఓం మాం హి పార్థ! వ్యపాశ్రిత్య**
**యే ఽపి స్యుః పాపయోనయః ।**
**స్త్రియో వైశ్యాస్తథా శూద్రాః**
**తే ఽపి యాన్తి పరాం గతిమ్ ॥**

**32 (370)**

ఓ అర్జునా !:-పాపపు జన్మము నీచ జన్మము కలవారై ఉందురో వారును స్త్రీలు, వైశ్యులు, శూద్రులు, ఎవరైనా సరే నన్ను ఆశ్రయించి సర్వోత్తమ గతిని పొందుచున్నారు.

**ఓం కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా**
**భక్తా రాజర్షయస్తథా ।**
**అనిత్యమసుఖం లోకం**
**ఇమం ప్రాప్య భజస్వ మామ్**
**33 (371)**

ఓ పార్థ !:-పుణ్యాత్ములు, అయిన బ్రాహ్మణులు , భక్తులైన రాజర్షుల విషయము ఇక ప్రత్యేకంగా చెప్పేది ఏమి ఉంటుంది. ఈప్రపంచం అనిత్యము. ఇందులో ఈ లోకం లో సుఖం లేదు. నన్ను సేవించి భజించి తరించిపో.

**ఓం మన్మనా భవ మద్భక్తో**
**మద్యాజీ మాం నమస్కురు ।**
**మమేవైష్యసి యుక్త్వైవం**







# ఆత్మానం మత్పరాయణః ॥

## 34 (372)

ఓ అర్జునా!:- నాయందే మనస్సు ఉంచుము. నాభక్తుడువి గా! నన్నే పూజించు, నాకే సమర్పించు నేనే పరమగతి అని భావించు నాలోనే చిత్తాన్ని నిలుపు. చివరకు నువ్వు నన్నే తప్పక పొందుతావు.ఓం

ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు, బ్రహ్మ విద్యాయాం, యోగశాస్త్రే, శ్రీ కృషార్జున సంవాదే రాజవిద్యా రాజగుహ్య యోగోనామ నవమోధ్యాయః.



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమ:



# శ్రీ భగవాన్ గీత

## పదవ అధ్యాయము

## విభూతి యోగము ..!

ఓం భూయ ఏవ మహాబాహో!
శృణు మే పరమం వచ: ।
యత్తే௨హం ప్రీయమాణాయ
వక్ష్యామి హితకామ్యయా ॥

1 (373)

గొప్ప బాహువులు గల ఓ అర్జునా! నా మాటలు విని సంతసించుచున్న నీకు హితమును కలుగుచేయు ఉద్దేశంతో







మరల ఏ శ్రేష్ఠమగు వాక్యమును నేను చెప్పబోవుచున్నానో దానిని వినుము.

**ఓం న మే విదుస్సురగణా:**
**ప్రభవం న మహర్షయ: ।**
**అహమాదిర్హి దేవానాం**
**మహర్షీణాం చ సర్వశ: ॥**

**2 (374)**

ఓ అర్జునా! నాయొక్క పుట్టుక దేవతలకు తెలియదు. మహర్షులు ఎరుగరు. ఎలా చూసినా దేవతలకు, మహర్షులకు సర్వవిధముల ఆదికారణం (మొదటి వాడను) నేనే గదా.

**ఓం యో మామజమనాదిం చ**
**వేత్తి లోకమహేశ్వరమ్ ।**





**అసమ్మూఢ సమర్త్యేషు**
**సర్వపాపై: ప్రమేచ్యతే ॥**
**3 (375)**

ఓ అర్జునా! నేను పుట్టుక లేని వాడిని, ఆదిలేని వాడిని, సమస్త లోకాలకు నేను ప్రభువును. ఇలా నన్ను ఎవ్వరు తెలుసుకుంటారో వారు మోహము లేని వారు. సమస్త పాపముల నుండి విడిపడతారు.

**ఓం బుద్ధిర్జ్ఞాన మసమ్మోహ:**
**క్షమా సత్యం దమశ్శమ: ।**
**సుఖం దు:ఖం భవో౽భావో**
**భయం చాభయమేవ చ ॥**
**4 (376)**

ఓ అర్జునా !బుద్ధి, జ్ఞానం అసమ్మోహం(మోహ రాహిత్యం) ఓర్పు, సత్యము దమము, శమము, సుఖం, దుఃఖం, పుట్టుక, వినాశము, భయము, అభయము.

**ఓం అహింసా సమతా తుష్టి:**
**తపో దానం యశోఽయశ: ।**
**భవన్తి భావా భూతానాం**
**మత్త ఏవ పృథగ్విధా: ॥**
**5 (377)**

ఓ అర్జునా!అహింస, సమత, తృప్తి, తపస్సు, గానం, కీర్తి, అపకీర్తి, ఈ విదమైన వేర్వేరు బావాలు నావల్లనే జీవులకు కలుగుచున్నాయి.

**ఓం మహర్షయస్సప్త పూర్వే**
**చత్వారో మనవస్తథా ।**







**మద్భావా మానసా జాతా**

**యేషాం లోక ఇమాః ప్రజాః ॥**

**6 (378)**

అర్జునా !:–లోకము నందు ఈ ప్రజలు ఎవ్వరి యొక్క సంతానం అయి యున్నారో అట్టి పూర్వీకులు అయిన సప్త మహర్షులు, సనకాదులైన నలుగురు దేవర్షులు, మనువులు, వీరందరు నాయొక్క బావము కలవారై నాయొక్క మన సంకల్పం చేతనే పుట్టిరి.

**ఓం ఏతాం విభూతిం యోగఞ్చ**

**మమ యో వేత్తి తత్త్వతః ।**

**సోఽవికంపేన యోగేన**

**యుజ్యతే నాత్ర సంశయః ॥**

**7 (379)**







ఓ అర్జునా!:- విస్తారమైన నా విభూతిని ఎవరైతే యదార్ధముగా తెలుసుకొనుచున్నాడో అతడు యోగములో నిశ్చలమగు స్థితిలో కలిగి ఉన్నాడు. ఈ విషయమున సందేహం లేదు.

**ఓం అహం సర్వస్య ప్రభవో**
**మత్తస్సర్వం ప్రవర్తతే ।**
**ఇతి మత్వా భజన్తే మాం**
**బుధా భావసమన్వితా: ॥ 8 (380)**

ఓ అర్జునా !ఈ సమస్త ప్రపంచము నావల్లనే కలిగింది. నావల్లనే ఈ సమస్తము నడుచుచున్నది అని వివేకవంతులు తెలుసుకొని పరిపూర్ణ భక్తిభావంతో నన్ను సేవిస్తారు.

**ఓం మచ్చిత్తా మద్గతప్రాణా**
**బోధయన్త: పరస్పరమ్ ।**







**కథయన్తశ్చ మాం నిత్యం**

**తుష్యన్తి చ రమన్తి చ ॥ 9 (381)**

ఓ అర్జునా!:- నాయందు మనస్సును ఉంచిన వారును నన్ను పొందిన ప్రాణం కలవారును అయి నన్ను గూర్చి పరస్పరం బోధించుకొనుచు ముచ్చటించుకొనుచు దాని చేత వాళ్ళు ఎల్లప్పుడును సంతృప్తిని, ఆనందమును పొందుతున్నారు.

**ఓం తేషాం సతతయుక్తానాం**

**భజతాం ప్రీతిపూర్వకమ్ ।**

**దదామి బుద్ధియోగం తం**

**యేన మాముపయాన్తి తే ॥**

**10 (382)**







ఎల్లప్పుడు నాయందు మనస్సు కలవారై ప్రీతితో నన్ను భజించునట్టి వారికి దేనిచే వారు నన్ను పొందగలరో అట్టి బుద్ధి యోగమును (జ్ఞానయోగమును) ప్రసాదించుచున్నాను.

**ఓం తేషామేవానుకమ్పార్థం**
**అహమజ్ఞానజం తమ: ।**
**నాశయామ్యాత్మభావస్థో**
**జ్ఞానదీపేన భాస్వతా ॥**

**11 (383)**

అర్జునా!:- అట్టి భక్తులకు దయచూపుట కొరకు(అనుగ్రహించుట కొరకు) నేనే వారి అంతఃకరణము నందు నిలిచి ప్రకాశ మానమగు జ్ఞానదీపము చేత వారిలో అజ్ఞాన జన్యమగు అంధకారమును నశింపచేయుచున్నాను .







ఓం పరం బ్రహ్మ పరం ధామ
పవిత్రం పరమం భవాన్ ।
పురుషం శాశ్వతం దివ్యం
ఆదిదేవమజం విభుమ్ ॥

**12 (384)**

ఓం ఆహుస్త్వామృషయస్సర్వే
దేవర్షిర్నారద స్తథా ।
అసితో దేవలో వ్యాస:
స్వయం చైవ బ్రవీషి మే ॥

**13 (385)**

అర్జునుడు చెప్పెను!:-. పరబ్రహ్మో, కృష్ణా మీరు పరబ్రహ్మ







స్వరూపులు. పరందాముడవు, పరమ పావనులు, మిమ్ములను నిత్యస్వరూపులను ప్రకాశ స్వరూపులగను, పరమ పురుషులగను, ఆది దేవుళ్ళు గాను, జన్మ రహితులగను, సర్వవ్యాప కులగను ఋషులందరును దేవర్షి యగు నారదులను ఆసీతుడును  దేవర్షియు,, వేదావ్యాసి మహర్షియు, ఆవిధంగానే స్వయముగా మీరు కూడా మిమ్మల్ని గూర్చి నాకు చెప్పు చున్నారు.

**ఓం సర్వమేతదృతం మన్యే**
**యన్మాం వదసి కేశవ! ।**
**న హి తే భగవన్ వ్యక్తిం**
**విదుర్దేవా న దానవా: ॥**
**14 (386)**

కేశవ, కృష్ణా !:–దేనిని మీరు నాకు చెప్పుచున్నారో అదంతా





సత్యమే అని నేను భావిస్తున్నాను. ఓ భగవాన్! మీ యొక్క నిజస్వరూపమును దేవతలుగాని, అసురులు గాని, ఇతరులు ఎవరూ ఎరుగలేరు. (తెలుసుకొనలేరు)

**ఓం స్వయ మేవాత్మనాత్మానం**
**వేత్థ త్వం పురుషోత్తమ!**
**భూతభావన! భూతేశ!**
**దేవదేవ! జగత్పతే! ॥**

**15 (387)**

పురుషోత్తమ! సమస్త ప్రాణుల సృష్టికర్త, సర్వజీవుల నియామక, దేవతలకు దేవుడా, జగన్నాథ, మిమ్ము మీరే ఎరుగుదురు. (మీ యొక్క స్వరూపం ఇతరులకు తెలియదు.)

**ఓం వక్తుమర్హస్యశేషేణ**

**దివ్యాహ్యాత్మ విభూతయ: ।**
**యాభిర్విభూతిభిర్లోకాన్**
**ఇమాం స్త్వం వ్యాప్య తిష్ఠసి ॥**
**16 (388)**

ఓ కృష్ణా!:-కావున ఏ విభూతులచే మీరు ఈలోకములన్నింటిని వ్యాపించి ఉన్నారో అట్టి దివ్యములైన మీ విభూతులను సంపూర్ణముగా చెప్పుటకు నీకు ఒక్కడికే సాధ్యం.

**ఓం కథం విద్యామహం యోగిం**
**స్త్వాం సదా పరిచిన్తయన్ ।**
**కేషు కేషు చ భావేషు**
**చిన్త్యో ఽసి భగవన్మయా ॥**
**17 (389)**







యోగేశ్వరా,!నేను ఎల్లప్పుడునూ ఏ ప్రకారముగా ధ్యానిస్తూ నిన్ను నేను ఎలా తెలుసుకొనగలను? భగవంతుడా! యే యే వస్తువులల్లో నేను నిన్ను ధ్యానించాలి.

**ఓం విస్తరేణాత్మనో యోగం**
**విభూతిం చ జనార్ధన! ।**
**భూయః కథయ తృప్తిర్హి**
**శృణ్వతో నాస్తి మేఽమృతమ్ ॥**

**18 (390)**

జనార్ధన! కృష్ణా! మీ యొక్క యోగ మహిమను, విభూతులను, సవిస్తారముగా మళ్ళీ తెలియజేయుము. ఎందుకనగా మీయొక్క అమృత వాక్యములను వినుచున్న నాకు సంతృప్తి కలుగట లేదు. (ఇంకను వినవలయునని కుతూహలం కలుగుచున్నది).







**శ్రీ భగవాన్ ఉవాచ**

**ఓం హన్త తే కథయిష్యామి**

**దివ్యా హ్యాత్మవిభూతయః ।**

**ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ!**

**నాస్త్యన్తో విస్తరస్య మే ॥**

**19 (391)**

శ్రీ భగవానుడు చెప్పెను కురువంశ శ్రేష్టుడవయిన ఓ అర్జునా! నా విభూతులు దివ్యములు కదా. ప్రాధాన్యతను అనుసరించి వాటిలో ముఖ్యమైన వాటిని చెప్పెదను. ఎందుకంటే నాయొక్క విభూతి విస్తారమునకు అంతము లేదు కదా.

**ఓం అహమాత్మా గుడాకేశ!**







**సర్వభూతాశయస్థిత: ।**
**అహమాదిశ్చ మధ్యం చ**
**భూతానామన్త ఏవ చ ॥**

**20 (392)**

ఓ అర్జునా!:- గుడాకేశ సర్వప్రాణుల హృదయాలలో ఉండే ప్రత్యగాత్మను నేను అయి ఉన్నాను. ప్రాణుల యొక్క ఆది మధ్యము అంతము (సృష్టి, స్థితి, లయములు) నేనే అయి ఉన్నాను.

**ఓం ఆదిత్యానామహం విష్ణు:**
**జ్యోతిషాం రవిరంశుమాన్ ।**
**మరీచిర్మరుతామస్మి**
**నక్షత్రాణామహం శశీ ॥**

**21 (393)**







ఓ అర్జునా!:- ఆదిత్యులలో నేను విష్ణువును, జ్యోతులలో కిరణాలు గల సూర్యున్ని, మరుత్తులలో మరీచుడును. నక్షత్రములలో చంద్రుడనూ అయి ఉన్నాను.

**ఓం వేదానాం సామవేదోఽస్మి**
**దేవానామస్మి వాసవః ।**
**ఇన్ద్రియాణాం మనశ్చాస్మి**
**భూతానామస్మి చేతనా ॥ 22 (394)**

ఓ అర్జునా !:-నేను వేదములలో సామవేదాన్ని, దేవతలలో ఇంద్రుడను, ఇంద్రియాలలో మనస్సును, ప్రాణులలో చైతన్యమును అయి ఉన్న.

**ఓం రుద్రాణాం శంకరశ్చాస్మి**
**విత్తేశో యక్షరక్షసామ్ ।**







వసూనాం పావకశ్చాస్మి

మేరుశ్శిఖరిణామహమ్ ॥

**23 (395)**

నేను రుద్రులలో శంకరడును, యక్ష రాక్షసులలోను కుబేరుడను, వసువులలో అగ్ని, పర్వతములలో మేరు పర్వతమును అయి ఉన్నాను.

ఓం పురోధసాం చ ముఖ్యం మాం

విద్ధి పార్థ! బృహస్పతిమ్ ।

సేనానీనామహం స్కన్దః

సరసామస్మి సాగరః ॥

**24 (396)**

ఓ అర్జునా!:- పురోహితులలో ముఖ్యుడైన బృహస్పతినిగా నన్ను ఎరుగుము. నేను సేనా నాయకులలో కుమారస్వామి







ని, సరస్సులలో సముద్రమును నేను అయి ఉన్నాను.

**ఓం మహర్షీణాం భృగురహం**
**గిరామస్మ్యేకమక్షరమ్ ।**
**యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి**
**స్థావరాణాం హిమాలయః ॥**

**25 (397)**

మహర్షులలో భృగుమహర్షిని, వాక్కులలో ఏకాక్షరమైన ఓంకారమును, యజ్ఞములలో జపయజ్ఞమును నేనే. స్థావరాలలో హిమాలయ పర్వతమును నేను అయి ఉన్న.

**ఓం అశ్వత్థ స్సర్వవృక్షాణాం**
**దేవర్షీణాం చ నారదః ।**
**గంధర్వాణాం చిత్రరథః**







**సిద్ధానాం కపిలో ముని: ॥**

**26 (398)**

చెట్లు అన్నింటి యందు నేను రావి చెట్టును. దేవర్షులలో నారదుడను, గంధర్వులలో చిత్ర రధుడను, సిద్ధులలో కపిల మహర్షిని(మునిని) నేను అయి ఉన్న.

**ఓం ఉచ్చైశ్రవసమశ్వానాం**
**విద్ధి మామమృతోద్భవమ్ ।**
**ఐరావతం గజేన్ద్రాణాం**
**నరాణాం చ నరాధిపమ్ ॥**

**27 (399)**

అశ్వములలో(గుర్రములలో) అమృతము కొరకు క్షీర సాగరమును మదించినపుడు పుట్టిన ఉచ్చైశ్రవమును గుర్రమును నేనే. గొప్ప ఏనుగులలో ఐరావతమనే ఏనుగును

నేనే. మనుషులలో రాజును నేనే. అని తెలుసుకొనుము.

**ఓం ఆయుధానామహం వజ్రం**
**ధీనూనామస్మి కామధుక్ ।**
**ప్రసనశ్చాస్మికందర్ప:**
**సర్పాణా మస్మివాసుకి: ॥**

**28 (400)**

నేను ఆయుధములలో వజ్రాయుధమును, పాడి ఆవులలో కామధేనువును, ప్రజలను పుట్టించే వారిలో మన్మధుడను, సర్పములలో వాసుకిని నేనే అయి ఉన్నాను.

**ఓం అనన్తశ్చాస్మి నాగానాం**
**వరుణో యాదసామహమ్ ।**
**పితౄణామర్యమా చాస్మి**

**యమస్సంయమతా మహమ్ ॥**

**29 (401)**

నేను నాగులలో అనంతుడను, జల దేవతలలో వరుణుడను, పితృదేవతలలో ఆర్యముడను, నియమించు వారిలో యముడను నేనే అయి ఉన్నాను.

**ఓం ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం**
**కాల: కలయతామహమ్ ।**
**మృగాణాం చ మృగేన్ద్రోఽహం**
**వైనతేయశ్చ పక్షిణామ్ ॥**

**30 (402)**

అసురులలో నేను ప్రహ్లాదుడను, లెక్కపెట్టు వారిలో కాలము నేనే, మృగములలో మృగరాజు సింహము నేనే.







పక్షులలో గరుత్మంతుడను(వైనతేయు) అయి ఉన్నాను.

**ఓం పవన: పవతామస్మి**

**రామశ్శస్త్రభృతామహమ్ ।**

**ఝషాణాం మకరశ్చాస్మి**

**స్రోతసామస్మి జాహ్నవీ ॥**

**31 (403)**

ఓ అర్జునా!:– పవిత్రము చేయు వానిలో నేను వాయువును. ఆయుధమును ధరించిన వారిలో శ్రీరామచంద్రుడను, చాపలలో మొసలిని(మకరం), నదులలో గంగానదిని నేనే అయి ఉన్నాను

**ఓం సర్గాణామాదిరన్తశ్చ**

**మధ్యం చైవాహమర్జున! ।**







**అధ్యాత్మవిద్యా విద్యానాం**
**వాద: ప్రవదతామహమ్ ॥**
**32 (404)**

ఓ అర్జునా!:- సృష్టులు యొక్క ఆది మద్యాంతములు నేనే అయి ఉన్న. విద్యలలో నేను అధ్యాత్మ విద్యను అయి ఉన్న. వాదించు వారిలో (రాగద్వేషరహితమైన తత్వాన్ని తెలుసు కొనుట కొరకు చేయబడు) వాదమును నేను అయి ఉన్న.

**ఓం అక్షరాణామకారోఽస్మి**
**ద్వంద్వస్సామాసికస్య చ ।**
**అహమేవాక్షయ: కాలో**
**ధాతాఽహం విశ్వతోముఖం: ॥**
**33 (405)**







నేను అక్షరములలో అకారమును నేనే, సమాసములలో ద్వంద సమాసమును, నాశనము లేని కాలమును నేనే. సర్వత్ర ముఖములు గల కర్మఫల ప్రదాతను (బ్రహ్మదేవుడను) నేనే అయి ఉన్న.

**ఓం మృత్యుస్సర్వహరశ్చాహం**
**ఉద్భవశ్చ భవిష్యతామ్ ।**
**కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం**
**స్మృతిర్మేధా ధృతి: క్షమా ॥**

**34 (406)**

సమస్తమును సంహరించే మృత్యువును ఇక ముందు ఉత్పత్తి కాగల సమస్తము యొక్క పుట్టుకను నేనే అయి ఉన్న. స్త్రీలలో గల కీర్తి, సంపద, వాక్కు, స్మృతి, జ్ఞానము, మేధా, ధైర్యము, ఓర్పు, క్షమ అన్ని నా విభూతులే.

**ఓం బృహత్సామ తథా సామ్నాం**
**గాయత్రీ ఛందసామహమ్ ।**
**మాసానాం మార్గశీర్షోఽహం**
**ఋతూనాం కుసుమాకరః ॥**

**35 (407)**

ఓ అర్జునా!:- సామవేద గానములో బృహత్సామమును, చంధస్సులలో గాయత్రిని నేనే. మాసములలో మార్గశీర్ష మాసమును నేనే. ఋతువులలో వసంత ఋతువు నేనే.

**ఓం ద్యూతం ఛలయతా మస్మి**
**తేజస్తేజస్వినా మహమ్**
**జయోఽస్మి వ్యవసాయోఽస్మి**







## సత్త్వం సత్త్వవతామహమ్ ॥

**36 (408)**

(మోసగాళ్లలో) వంచక వ్యాపారములలో నేను జూదమును అయి ఉన్న. తేజోవంతుల యొక్క తేజస్సు నేనే అయి ఉన్న, జయించు వారుల యొక్క జయమును నేనే అయి ఉన్న, సాత్వికుల యొక్క సత్వగుణము నేనే అయి ఉన్నాను.

## ఓం వృష్ణీనాం వాసుదేవోఽస్మి
## పాండవానాం ధనంజయః ।
## మునీనామప్యహం వ్యాసః
## కవీనా ముశనా కవిః ॥

**37 (409)**

వృష్ణి వంశీయులలో వసుదేవుని పుత్రుడగు వాసుదేవుడను, పాండవులలో అర్జునుడను, మునులలో వేదవ్యాస మునీం

ద్రుడను, కవులలో శుక్రాచార్యుడను అయి ఉన్నాను.

**ఓం దణ్డో దమయతామస్మి**
**నీతిరస్మి జిగీషతామ్ ।**
**మౌనం చైవాస్మి గుహ్యానాం**
**జ్ఞానం జ్ఞానవతామహమ్ ॥**
**38 (410)**

నేను దండించు వారి యొక్క దండనమును నేనే, జయము కోరే వారిలో నీతిని అయి ఉన్న రహస్యములలో మౌనమును అయిఉన్న, జ్ఞానవంతులలో జ్ఞానమును నేనే అయి ఉన్న

**ఓం యచ్చాపి సర్వభూతానాం**
**బీజం తదహమర్జున! ।**
**న తదస్తి వినా యత్స్యాత్**







**మయా భూతం చరాచరమ్ ॥**

**39 (411)**

సర్వప్రాణుల పుట్టుక కొరకు కారణమైన బీజమును నేనే అయిఉన్న. ఈ చరాచర ప్రపంచములో నేను లేని వస్తువు లేనే లేదు. (నాకంటే వేరుగా లేదు)

**ఓం నాన్తోఽస్తి మమ దివ్యానాం**
**విభూతీనాం పరన్తప! ।**
**ఏష తూద్దేశత: ప్రోక్తో**
**విభూతేర్విస్తరో మయా ॥**

**40 (412)**

పరంతప !ఓ అర్జునా! నా యొక్క దివ్యమైన విభూతలకు అంతమే లేదు. అయిన కొన్నింటిని సంక్షిప్తముగా నేను ఇప్పుడు వివరించి చెప్పితిని (చెబితిని.)







**ఓం యద్యద్విభూతిమత్సత్త్వం**
**శ్రీమదూర్జితమేవ వా ।**
**తత్తదేవావగచ్ఛత్వం**
**మమ తేజో ఽంశసంభవమ్ ॥**

**41 (413)**

పార్థ !:–ఈ లోకమున ఐశ్వర్య యుక్తమైనది. కాంతి వంతమైనది, ఉత్సాహముతో కూడుకొనినది. అయిన వస్తువు ఏది ఏది కలదో అది అది నా తేజస్సు యొక్క అంశము వలన కలిగిన దానినిగా నీవు తెలుసుకొనుము.

**ఓం అథవా బహునైతేన**
**కిం జ్ఞాతేన తవార్జున! ।**
**విష్టభ్యాహమిదం కృత్స్నం**







# ఏకాంశేన స్థితో జగత్ ॥

**42 (414)**

ఓ అర్జునా! ఇలా విశేషముగా తెలుసుకోవడం వలన నీకు ప్రయోజనం ఏమున్నది? నేను ఈజగత్తు అంతా ఒక్క అంశం చేతనే వ్యాపించి ఉన్నాను. (అని తెలుసుకో)

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు,బ్రహ్మ విద్యాయాం, యోగశాస్త్రే, శ్రీ కృష్ణార్జున సంవాదే విభూతి యోగో నామ దశమోధ్యాయః.



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ భగవాన్ గీత



## పదకొండవ అధ్యాయము

## విశ్వరూపసందర్శన యోగము ..!

**ఓం మదనుగ్రహాయ పరమం**
**గుహ్యమధ్యాత్మసంజ్ఞితమ్ ।**
**యత్త్వయోక్తం వచస్తేన**
**మోహోఽయం విగతో మమ॥**

**1 (415)**

భగవాన్! శ్రీకృష్ణమూర్తి నన్ను అనుగ్రహించుట కొరకై ఉత్కృష్టమైన రహస్యమైన అధ్యాత్మజ్ఞానాన్ని నాకు బోధిం







చావు. నీ ఉపదేశముతో నా అజ్ఞానము(మోహము) పూర్తిగా నశించినది.

**ఓం భవాప్యయౌ హి భూతానాం**
**శ్రుతౌ విస్తరశో మయా ।**
**త్వత్తః కమలపత్రాక్ష!**
**మహాత్మ్యమపి చావ్యయమ్ ॥**

**2 (416)**

కమల నేత్రుడవగు ఓ కృష్ణా! ప్రాణుల యొక్క ఉత్పత్తి వినాశము గురించి సవిస్తరముగా నీ మహా త్మ్యమును కూడా ఆలకించాను.

**ఓం ఏవమేతద్యథాఽఽత్థ త్వం**
**ఆత్మానం పరమేశ్వర! ।**




**ద్రష్టు మిచ్ఛామి తే రూపం**

**ఐశ్వర్యం పురుషోత్తమ! ॥**

**3 (417)**

ఓ అర్జునా!పరమేశ్వర, పురుషోత్తమ మిమ్ము్మలను గూర్చి మీరు చెప్పినదంతయు సరేనని నేను విశ్వసించుచున్నాను. ఓ పురుషోత్తమ మీ యొక్క మహిమలను ఈశ్వర సంబంధ మైన స్వరూపమును విశ్వరూపమును నేను చూడాలని కోరుకుంటున్నాను.

**ఓం మన్యసే యది తచ్ఛక్యం**

**మయా ద్రష్టుమితి ప్రభో! ।**

**యోగేశ్వర! తతో మే త్వం**

**దర్శయాత్మాన మవ్యయమ్ ॥**

**4 (418)**

నీకు విజయమును చేకూర్చునది సత్యము

ప్రభూ! ఆ మీ స్వరూపమును చూచుటకు నాకు సాధ్యమైన దని మీరు భావిస్తే ఓ యోగేశ్వరా! నాశరహితమైన మీ విశ్వ రూపమును నాకు చూపించు.

**ఓం పశ్య మే పార్థ! రూపాణి**
**శతశోఽథ సహస్రశః ।**
**నానావిధాని దివ్యాని**
**నానావర్ణాకృతీని చ ॥ 5 (419)**

శ్రీ భగవానుడు చెప్పెను. ఓ అర్జునా! అనేక విధములుగా ఉన్నవియు, అలౌకికములైనవి వివిధ వర్ణములు ఆకారములు కలవియు. అసంఖ్యాకములుగా వర్తించుచున్నవియగు నా యొక్క రూపములన్ని చూడు

**ఓం పశ్యాదిత్యాన్వసూన్ రుద్రాన్**







**అశ్వినౌ మరుతస్తథా ।**
**బహూన్యదృష్టపూర్వాణి**
**పశ్యాశ్చర్యాణి భారత! ॥**
**6 (420)**

ఓ భారతా! ఓ అర్జునా! సూర్యులను, వసువులను రుద్రులను అశ్వనీదేవతలను మరుత్తులను చూడు ,అలాగే ఇది వరకు ఎన్నడును నువ్వు చూడని పెక్కు ఆశ్చర్యములను చూడుము.

**ఓం ఇహైకస్థం జగత్కృత్స్నం**
**పశ్యాద్య సచరాచరమ్ ।**
**మమ దేహే గుడాకేశ!**
**యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి ॥**
**7 (421)**







ఓ అర్జునా! గుడాకేశ! ఈ సర్వ ప్రపంచమును ఇంకను దేని దేనిని చూడాలి అనుకొనుచున్నావో దానిని ఇక్కడే ఈ నా శరీరమందు ఒక్క చోట ఉన్న దానిగా ఇప్పుడు చూడుము.

**ఓం న తు మాం శక్యసే ద్రష్టుం**
**అనేనైవ స్వచక్షుషా ।**
**దివ్యం దదామి తే చక్షు:**
**పశ్య మే యోగమైశ్వరమ్ ॥**

**8 (422)**

ఓ అర్జునా!:- నీ మాంసమయ నేత్రములతో(కళ్ళతో) నీవు నా విశ్వరూపమును దర్శించటము సాధ్యపడదు. కాబట్టి దివ్య దృష్టిని(జ్ఞాననేత్రమును) నీకు ప్రసాదించుచున్నాను. దాని చేత ఈశ్వర సంబంధమైన నాయోగ వైభవాన్ని చూడుము.





**ఓం ఏవముక్త్వా తతో రాజన్!**
**మహాయోగేశ్వరో హరి: ।**
**దర్శయామాస పార్థాయ**
**పరమం రూపమైశ్వరమ్ ॥**

**9 (423)**

సంజయుడు చెప్పెను. ఓధృతరాష్ట్ర మహారాజా మహాయోగేశ్వరుడైన శ్రీకృష్ణ పరమాత్మ ఈ ప్రకారముగా చెప్పి తరవాత సర్వోత్తమమైన ఈశ్వరసంబంధమైన విశ్వరూపమును అర్జునుడికి చూపెను.

**ఓం అనేకవక్త్రనయనం**
**అనేకాద్భుత దర్శనమ్ ।**
**అనేక దివ్యా భరణం**





**దివ్యానేకోద్యతాయుధమ్ ॥**

**10 (424)**

అదిగో! విశ్వరూపం అదిగో! అనేక ముఖాలు అనేక నేత్రాల
తో ఉన్నది. అనేకములగు అద్భుత విషయములను చూపున
ది దివ్యములైన ఆభరణాలతో శోభిస్తుంది. అనేక దివ్యమైన
ఆయుధాలను ఎత్తబడి ఉంది.

**ఓం దివ్యమాల్యామ్బరధరం**
**దివ్యగంధానులేపనమ్ ।**
**సర్వాశ్చర్యమయం దేవం**
**అనన్తం విశ్వతోముఖమ్ ॥**

**11 (425)**

ఆవిశ్వరూపం దివ్యమైన మాలలతో వస్త్రాలను ధరించి
ఉంది. దివ్యమైన గంధపు పూతతో పూసుకొని ఉంది. సర్వ

ఆశ్చర్యా లతో ప్రకాశిస్తుంది. అన్ని వైపుల నుండి ముఖాలు కలిగి అనంతముగా ఉన్నది. అయిన తన విశ్వరూపమును భగవా నుడు అర్జుననుకు చూపెను.

**ఓం దివి సూర్యసహస్రస్య**
**భవేద్యుగపదుత్థితా ।**
**యది భాస్సదృశీ సా స్యాత్**
**భాసస్తస్య మహాత్మన: ॥**

**12 (426)**

ఆకాశము నందు వెయ్యి మంది సూర్యులు ఒకేసారి ఉద యిస్తే ఎంత కాంతి ఉంటుందో అది ఆమహాత్ముని యొక్క ప్రకాశము అలా ఉంటుందని అనుకో.

**ఓం తత్రైకస్థం జగత్కృత్స్నం**







ప్రవిభక్త మనేకధా ।
అపశ్యద్దేవదేవస్య
శరీరే పాణ్డవ స్తదా ॥ 13 (427)

అప్పుడు అర్జునుడు నానా విధములుగా విభజించియున్న సమస్త జగత్తును దేవదేవుడైన శ్రీకృష్ణ భగవానుని యొక్క శరీరమున ఒక్కచోట ఉన్న దానినిగా చూచెను.

ఓం తత: స విస్మయావిష్టో
హృష్టరోమా ధనంజయ: ।
ప్రణమ్య శిరసా దేవం
కృతాఞ్జలిరభాషత ॥ 14 (428)

ఆ తరువాత అర్జునుడు ఆశ్చర్యంతో గూడిన వాడును, గగుర్పాటును కలవాడును అయి విశ్వరూపమును ధరించిన





భగవానునికి శిరస్సు చే నమస్కరించి చేతులు జోడించుకొని ఈ విధముగా పలికెను.

**ఓం పశ్యామి దేవాంస్తవ దేవ! దేహే**
**సర్వాంస్తథా భూతవిశేషసఙ్ఘాన్ ।**
**బ్రహ్మాణమీశం కమలాసనస్థం**
**ఋషీంశ్చ సర్వానురగాంశ్చదివ్యాన్ ॥**
**15 (429)**

దేవా! మీ శరీరమందు సర్వ దేవతలు సమస్త భూత సమూహాలను చూస్తూ ఉన్నాను. కమలాసనం పైన సృష్టి కర్త యగు బ్రహ్మ దేవున్ని, సమస్త ఋషులను, దివ్యములైన సర్పములను, కూడా చూస్తున్నాను.

**ఓం అనేకబాహూదరవక్త్రనేత్రం**







**పశ్యామి త్వాం సర్వతోఽనన్తరూపమ్ ।**
**నాన్తం న మధ్యం న పునస్తవాదిం**
**పశ్యామి విశ్వేశ్వర! విశ్వరూప! ॥**
**16 (430)**

విశ్వేశ్వర విశ్వరూప అనేక బాహువులు, ఉదరాలు, ముఖాలు, నేత్రాలు, అంతము లేని అనంతరూపాలతో శోభిస్తున్న నిన్ను అన్ని వైపుల నుండి చూస్తున్నాను. నీకు ఆది ఎక్కడో మొదలు మధ్యము అంతము ఎక్కడో నాకు కనిపించటం లేదు.

**ఓం కిరీటినం గదినం చక్రిణం చ**
**తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్ ।**
**పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమన్తాత్**

దీప్తానలార్కద్యుతిమప్రమేయమ్ ॥
17 (431)

స్వామి ! భగవాన్ !మిమ్ములను అంతటను కిరీటము పెట్టు కొనిన కలవారుగా, గదను ధరించిన వారుగా ,చక్రమును ధరించిన వారిగా ,తేజోపుంజముగా, అంతటను ప్రకాశిం చు వారి గాను, జ్వలించు అగ్ని సూర్యుని వంటి కాంతి గల వారు గాను ,పరిమితం లేని వారు గాను, శోభిస్తున్న మి మ్ములను చూచుచున్నాను.

ఓం త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
త్వమవ్యయశ్శాశ్వత ధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే ॥
18 (432)

భగవాన్! మీరు తెలుసుకోదగిన సర్వోత్తమమైన అక్షర పరబ్రహ్మ స్వరూపులు మీరు ఈ విశ్వానికి గొప్ప ఆధార బూతులు. మీరు నాశరహితులు శాశ్వతమైన ధర్మములను కాపాడువారు మరియు మీరు పురాణపురుషులు అని నా అభిప్రాయం.

**ఓం అనాది మధ్యాన్త మనన్తవీర్యం**
**అనన్తబాహుం శశిసూర్యనేత్రమ్ ।**
**పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం**
**స్వతేజసా విశ్వమిదం తపన్తమ్ ॥**
**19 (433)**

ప్రభూ! ఆది మధ్యాంతములు లేవు. మీ పరాక్రమానికి అంతము లేదు. మీ బాహువులు అనంతములు. చంద్ర, సూర్యుల నేత్రములు కలవారు ,ప్రజ్వలిస్తున్న అగ్నిహోత్రుని

వంటి ముఖము కలవారగును. స్వకీయ తేజస్సుచే ఈ ప్రపంచాన్ని అంతా తపింపచేయుచున్న వారుగాను మిమ్ములను నేను చూచుచున్నాను.

**ఓం ద్యావాపృథివ్యోరిదమన్తరం హి**
**వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।**
**దృష్ట్వాఽద్భుతం రూపముగ్రంతవేదం**
**లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్! ॥**

**20 (434)**

ఓ మహాత్మా!భూమి ,ఆకాశం యొక్క ఈమధ్య ప్రదేశమంత యు దిక్కులన్నియు మీ చేతనే వ్యాపింపబడి ఉన్నాయని అన్ని దిక్కులలో నువ్వే ప్రకాశిస్తున్నావు. మరియు భయంకరమైనది, ఆశ్చర్యకరమైనది, అయిన మీ ఈ రూపమును చూచి మూడు లోకములు భీతి చెందుతున్నాయి.







**ఓం అమీ హి త్వాం సురసఙ్ఘా విశన్తి**
**కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి ।**
**స్వస్తీత్యుక్త్వా మహర్షి సిద్ధసఙ్ఘాః**
**స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥**

**21 (435)**

భగవంతుడా! దేవతా సమూహములన్నియు నీలోనే ప్రవేశించుచున్నవి. కొందరు భయముతో చేతులు జోడించి నమస్కరిస్తూ నిన్ను స్తుతించుచున్నారు. మహర్షులు, సిద్ధపురుషులు స్వస్తి పలుకుచున్నారు. స్తోత్రాలతో సంపూర్ణంగా మిమ్ములను ప్రార్థిస్తున్నారు.

**ఓం రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా**
**విశ్వే ఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ ।**





గన్ధర్వయక్షాసురసిద్ధ సఙ్ఘా
వీక్షనే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥
22 (436)

స్వామి! భగవంతుడా! భగవాన్ ! రుద్రులు , ఆదిత్యులు (సూర్యులు) వసువులు, సాధ్యులు విశ్వదేవతలు, అశ్వనీ దేవతలు, గంధర్వులు, యక్షులు, అసురులు, సిద్ధులు యొక్క సమూహము అందరూ ఆశ్చర్య చకితులై మిమ్ము లను వీక్షిస్తున్నారు.(చూచుచున్నారు)

ఓం రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో! బహుబాహూరుపాదమ్ ।
బహూదరం బహుదంష్ట్రాకరాళం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాఽహమ్
23 (437)







గొప్ప బాహువులు గల ఓ కృష్ణా,! అనేక ముఖములు నేత్ర ము లు కలిగినట్టియు అనేకములగు హస్తములు(చేతులు), తొడలు, పాదములు, ఉదరములు, కలిగి ఉన్నట్టి మరియు కోరలచే భయంకరమైన మీ యొక్క గొప్ప రూపమును చూచి లోకములన్ని జనులందరూ చలిస్తూ భయపడుతు న్నారు. నేను కూడా వారి లాగానే భయపడుతున్నాను.

**ఓం నభస్స్పృశం దీప్తమనేకవర్ణం**
**వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్ ।**
**దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాన్తరాత్మా**
**ధృతిం న విన్దామి శమం చ విష్ణో! ॥**

**24 (438)**

ఓ విష్ణు దేవా! నువ్వు ఆకాశమును తాకుచున్నావు. అనేక

రంగులతో శోభిస్తున్నావు. తెరవబడిన నోరు గలవారును, జ్వలించుచున్న విశాలములైన నేత్రములు కలవారు అయిన మిమ్ములను జూచి మిగుల భయపడిన మనస్సు గలవాడినై భీతిల్లిన మనస్సు కలవాడనై ధైర్యమును శాంతిని నేను పొంద లేకుండా ఉన్నాను.

**ఓం దంష్ట్రాకరాలాని చ తే ముఖాని**
**దృష్ట్వైవ కాలానలసన్నిభాని ।**
**దిశో న జానే న లభే చ శర్మ**
**ప్రసీద దేవేశ! జగన్నివాస! ॥**

**25 (439)**

భయంకర కోరలచే భయం కరములైనవి ప్రళయాగ్నిని బోలినవగు మీ ముఖములను చూచి నేను దిగ్భ్రాంతిని చెందుతున్నాను. సుఖమును కూడా పొందలేకపోతున్నా.







కావున ఓ దేవదేవా! జగదాశ్రయా! ప్రసన్నుడవుకా

ఓం అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసఙ్ఘైః ।
భీష్మో ద్రోణస్సూతపుత్రస్తథా ఽసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥

**26 (440)**

ఓం వక్త్రాణి తే త్వరమాణా విశన్తి
దంష్ట్రాకరాలాని భయానకాని ।
కేచిద్విలగ్నా దశనాన్తరేషు
సందృశ్యన్తే చూర్ణితైరుత్తమాఙ్గైః ॥

**27 (441)**







దృతరాష్ట్రుని పుత్రులందరూ భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు వారి సేనయందలి సమస్త రాజసమూహములను, అలాగే మన సేన యందలి ప్రముఖ సైనికులు మిమ్ము లను త్వరితముగా చేరుచున్నవారై కోరలచే భయంకరములైనట్టి మీ నోళ్ళ యందు ప్రవేశించుచున్నారు. కొందరు మీ పండ్ల సందుల యందు చిక్కుకొనిన వారై పొడిచేయబడిన శిరస్సులతో కనిపించుచున్నారు.

**ఓం యథా నదీనాం బహవో ఉమ్బువేగాః**
**సముద్రమేవాభిముఖా ద్రవన్తి ।**
**తథా తవామీ నరలోకవీరా**
**విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి ॥**

**28 (442)**

ఏ ప్రకారముగా నదీ ప్రవాహములు సముద్రానికి అభిముఖ

ముగా పయనించి అందులో ప్రవేశించుచున్నవో ఆ ప్రకారముగా ఈ మనుష్య లోకమందలి వీరులు రాజులు లెస్సగా జ్వలించుచున్న మీ నోటి యందే ప్రవేశించుచున్నారు.

**ఓం యథా ప్రదీప్తం జ్వలనం పతఙ్గా**
**విశన్తి నాశాయ సమృద్ధవేగాః ।**
**తథైవ నాశాయ విశన్తి లోకాః**
**తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః ॥**

**29 (443)**

మండుతున్న అగ్నియందు అతి వేగముతో కూడుకున్నవై అగ్నియందు మిడుతలు ప్రవేశించుచున్నవో ఆ ప్రకారమే జీవులందరు మిగుల వేగముతో కూడిన వారై వినాశము కొరకు మీ నోళ్ళ యందు ప్రవేశించుచున్నారు.







**ఓం లేలిహ్యసే గ్రసమానస్సమన్తాత్**
**లోకాన్సమగ్రాన్వదనైర్జ్వలద్భిః ।**
**తేజోభిరాపూర్య జగత్సమగ్రం**
**భాసస్తవోగ్రాః ప్రతపన్తి విష్ణో! ॥**

**30 (444)**

ఓ విష్ణుదేవా! మండుచున్న మీనోళ్ళచే జనులందరిని అంతటనూ మ్రింగుచున్న వారై ఆస్వాదించుచున్నారు. భయంకర మైన మీ తేజస్సు ఈ జగత్తంతా వ్యాపించి మిగుల తపింప చేయుచున్నది.

**ఓం ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో**
**నమోఽస్తు తే దేవవర! ప్రసీద ।**
**విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం**

**న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥**

**31 (445)**

దేవదేవా! భయంకర ఆకారము గల మీరు ఎవరో నాకు చెప్పండి. ఎందుకనగా మీ ప్రవృత్తిని తెలుసుకొనలేకున్నాను. కనుక ఆదిపురుషులైన మిమ్ములను గూర్చి తెలుసుకోవాలి అని అనుకుంటున్నాను. మీకు నమస్కారము. నన్ను అనుగ్రహించండి.

**ఓంకాలో౽స్మి లోకక్షయకృత్ప్రవృద్ధో**
**లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।**
**ఋతే౽పి త్వాం న భవిష్యన్తి సర్వే**
**యే౽వస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥**

**32 (446)**







శ్రీ భగవాన్ చెప్పెను!. అర్జునా! నేను లోకసంహారకుడనై విజృంభించిన కాలుడనై ఉన్నాను. ప్రాణులను సంహరించ డానికి ఈ ప్రపంచమున ప్రవర్తిస్తూ ఉన్నాను. ప్రతిపక్ష సైన్య ములో గల వీరులు నీవు లేకపోయినను యుద్ధము చేయకు న్నను జీవించి ఉండరు.(మృతి నొందక తప్పదు)

**ఓం తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ**
**జిత్వా శత్రూన్భుఙ్క్ష్వ రాజ్యం సమృద్ధమ్।**
**మయైవైతే నిహతాః పూర్వమేవ**
**నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్! ॥**

**33 (447)**

ఓ సవ్యసాచీ! అర్జునా! కావున నీవు లెమ్ము. శత్రువులను జయించి కీర్తిని పొందుము. పరిపూర్ణమైన రాజ్యమును

అనుభవింపుము. నా చేతిలో వీళ్ళందరు ఇది వరకే చంపబడ్డారు. కావున ఓ అర్జునా నీవు కేవలం నిమిత్తమాత్రముగా ఉండుము.

**ఓం ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ**
**కర్ణం తథా ఉన్యానపి యోధవీరాన్ ।**
**మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా**
**యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్ ॥**

**34 (448)**

ఓ అర్జునా! ఇప్పటికే నాచే చంపబడిన ద్రోణాచార్యుని, భీష్మాచార్యుని, జయద్రథుని (సైంధవుడు) కర్ణుడిని అలాగే ఇతర యుద్ధ వీరులను కూడా నీవు చంపు భయపడకుము. యుద్ధము చేయుము. శత్రువులను గెలువగలవు.

**ఓం ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య**
**కృతాంజలిర్వేపమాన: కిరీటీ ।**
**నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం**
**సగద్గదం భీతభీత: ప్రణమ్య ॥**

**35 (449)**

సంజయుడు చెప్పెను.! అర్జునుడు శ్రీకృష్ణ మూర్తి యొక్క మాటలను విని వణుకుచున్న వారై చేతులను జోడించి వంగి నమస్కరించారు.మిగుల భయపడిన వాడై వినమ్రము డై గద్గధ స్వరముతో మళ్ళీ ఈ విధంగా పలికెను.

**ఓం స్థానే హృషీకేశ! తవ ప్రకీర్త్యా**
**జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ ।**
**రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి**





## సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘాః ॥

**36 (450)**

అర్జునుడు పలికెను.! హృషీకేశా !కృష్ణా! మీ యొక్క నామము ఉచ్ఛరించుట చేతను ,మహాత్యమును లెస్సగా కొనియాడుట చేతను లోకము మిగుల, సంతోషించుచున్నది. మిక్కిలి ప్రీతిని పొందుచున్నది. నిన్ను చూచి రాక్షసులు భయపడిన వారై దిగంతములకు పరిగెత్తుచున్నారు. సిద్ధుల సమూహములన్ని మీకు నమస్కరించుచున్నాయి. ఇవి అన్ని కూడ మీ మహిమలకు తగినవే అయి ఉన్నాయి

## ఓం కస్మాచ్చ తే న నమేరన్మహాత్మన్!
## గరీయసే బ్రహ్మణో ఽప్యాదికర్త్రే ।
## అనన్త! దేవేశ! జగన్నివాస!







**త్వమక్షరం సదసత్తత్పరం యత్ ॥**

**37 (451)**

మహాత్మా! నువ్వెంతో గొప్పవాడివి, బ్రహ్మదేవుని కంటే ముందు నువ్వే ఆదికర్తవు. అనంత! దేవేశా! జగన్నివాసా! నువ్వు సత్తు, అసత్తులకు అతీతుడవు. అక్షర స్వరూపుడవు. ఎవరైనా నీకు నమస్కరించకుండా ఎలా ఉంటారు.

**ఓం త్వమాదిదేవః పురుషః పురాణః**
**త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।**
**వేత్తాఽసి వేద్యం చ పరం చ ధామ**
**త్వయా తతం విశ్వమనన్తరూప! ॥**

**38 (452)**







ఓ అనంత రూపులైన ఓ కృష్ణా! మీరు ఆదిదేవుడవు. పురాణ పురుషడవు. ఈ విశ్వానికి శ్రేష్టమైన ఆధారము నీవే. సమస్తమును తెలుసుకొనిన వాడివి నీవే. తెలియదగిన వాడవి నీవే. సర్వోత్తమ స్థానము (పరంధామము) ఈ సమస్త జగత్తు నీలోనే వ్యాపించి ఉన్నది.

**ఓం వాయుర్యమోఽగ్నిర్వరుణశ్శశాఙ్క:**
**ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।**
**నమో నమస్తేఽస్తు సహస్రకృత్వ:**
**పునశ్చ భూయోఽపినమో నమస్తే ॥**

**39 (453)**

భగవంతా నువ్వే వాయువును, యముడును, అగ్నియు, వరుణుడును, చంద్రుడును, బ్రహ్మదేవునికి తండ్రియును, మీరే అయి ఉన్నారు. మీకు వేలకు వేలు నమస్కారములు.

మళ్ళీ నమస్కారములు, మరల మరల నమస్కారములు.

**ఓం నమః పురస్తాదథ పృష్ఠతస్తే**

**నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ!**

**అనన్తవీర్యామితవిక్రమస్త్వం**

**సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ॥**

**40 (454)**

సర్వ స్వరూప ! ఓ కృష్ణా! ఎదుటను, వెనుకను మీకు నమస్కారములు. అంతటా ఉన్న మీకు నమస్కారములు. అనంత శక్తి సామర్థ్యాలు గల పరాక్రమము కలవారగు మీరు సమస్తమును లెస్సగా వ్యాపించి ఉన్నారు. అందుకే మీరు సర్వస్వరూపులై ఉన్నారు.

**ఓం సఖేతి మత్వా ప్రసభం యదుక్తం**

హే కృష్ణ! హే యాదవ! హే సఖేతి ।
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదాత్ప్రణయేన వాపి ॥
41 (455)

ఓం యచ్చాపహాసార్థమసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు ।
ఏకోఽథవాప్యచ్యుత! తత్సమక్షం
తత్క్షామయే త్వామహమప్రమేయమ్ ॥
42 (456)

నాశరహితులగు ఓకృష్ణా!:– అనంతము, అప్రమేయము
మీ యొక్క మహిమను తెలియక పొరపాటున గాని చనువు

వలన గాని స్నేహితుడవని తలంచి గాని ఓ కృష్ణా! ఓ యాదవ, ఓసఖా అని నేను అలక్ష్యముగా నిన్ను గూర్చి నేను ఏది చెప్పినానో మరియు విహారము చేయునప్పుడు గాని, పడుకొనే సమయమున గాని ,కూర్చుండునపుడు గాని, భుజించినపుడు గాని ఒక్కరుగా ఉన్నప్పుడు గాని ఇతరుల ఎదుట కాని పరిహాసము కొరకు ఏ అవమానమును గావించానో అ అపరాదములన్నింటిని అప్రమేయులగు మీరు నన్ను క్షమింపమని వేడుకొనుచున్నాను.

**ఓం పితాఽసి లోకస్య చరాచరస్య**
**త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్ ।**
**న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతో న్యో**
**లోకత్రయేఽప్యప్రతిమప్రభావ! ॥**

**43 (457)**

అసమానమగు మహానీయ! పరమేశ్వరా! కృష్ణా! మీరు ఈచరాచర ప్రపంచమునకు అంతటికిని తండ్రీ మీరే అయి ఉన్నారు. మీరు పూజ్యులు. సర్వశ్రేష్ఠమైన గొప్ప గురుదేవుడవు. ముల్లోకాలలో మీకు సాటి అయిన సమానమైన వాడు లేడు.ఇక నిన్ను మించిన వాడు మరియొకడు ఎక్కడ ఉంటాడు. ఎట్లుండగలడు.

**ఓం తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం**
**ప్రసాదయే త్వామహమీశమీడ్యమ్ ।**
**పితేవ పుత్రస్య సఖేవ సఖ్యు:**
**ప్రియ: ప్రియాయార్హసి దేవ!సోఢుమ్! ॥**

**44 (458)**

భగవాన్! అందుచేత నేను శరీరమును భూమిపై సాష్టాంగముగా పడవేచి నమస్కరించి ఈశ్వరుడును స్తుతింపదగిన

వారును అగు మిమ్ములను అనుగ్రహించమని వేడుకొను చున్నాము.దేవా కుమారుని అపరాధమును తండ్రి వలె, స్నేహితుని అపరాధమును స్నేహితుడి వలె, ప్రియురాలి అపరాధమును ప్రియుడు వలె, నా అపరాధమును మీరు క్షమించు.

**ఓం అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా**
**భయేన చ ప్రవ్యథితం మనో మే ।**
**తదేవ మే దర్శయ దేవ రూపం**
**ప్రసీద దేవేశ! జగన్నివాస! ॥**
**45 (459)**

జగన్నాథ, జగన్నివాస ఇది వరకు ఎప్పుడు చూడనట్టి విశ్వ రూపమును చూచి ఆనందమును, సంతోషమును పొంది తిని. కాని నా మనస్సు మిగుల వ్యథనొందు చున్నది(భయ







పడుతున్నాను ) కావున దేవ దేవా ఆమునుపటి మామూలు రూపమునే (సౌమ్యరూపము నే) నాకు దర్శనమిచ్చి నన్ను అనుగ్రహించు.

**ఓం కిరీటినం గదినం చక్రహస్తం**

**ఇచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ ।**

**తేనైవ రూపేణ చతుర్భుజేన**

**సహస్రబాహో! భవ విశ్వమూర్తే ॥**

**46 (460)**

పరమాత్మ !విశ్వరూప! నేను మిమ్ములను మునుపటి రూపము వలె కిరీటము, గద, చక్రము, చేతితో ధరించిన వారుగా చూడదలం చుకుంటున్నాను. అనేక హస్తములు గల దేవా జగద్రూపా ! నాలుగు భుజములు గల ఆ పూర్వ రూపముగనే నాకు అగుపించుము. (కనపడుము)







**ఓం మయా ప్రసన్నేన తవార్జునేదం**
**రూపం పరం దర్శితమాత్మయోగాత్ ।**
**తేజోమయం విశ్వమనన్తమాద్యం**
**యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥**

**47 (461)**

ఓ అర్జునా!:- నా విశ్వ రూపము తేజోమయమైనది. పరిపూర్ణమైనది. జగత్ రూపమైనది. అంతము లేనిది. మొదటిది. నీవు తప్ప ఇతరులచే ఇది వరకు ఎప్పుడును చూడబడనది అయిన ఈ సర్వోత్తమమైన విశ్వరూపం కలదో అది ప్రసన్నుడగు నాచే స్వఖీయ యోగశక్తి ద్వారా నీకు చూపబడు చున్నది.

**ఓం న వేదయజ్ఞాధ్యయనైర్న దానైః**

**న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః ।**
**ఏవం రూపశ్శక్య అహం నృలోకే**
**ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర! ॥**

**48 (462)**

ఓ కురువీరా!అర్జునా! నా ఈ విశ్వరూపమును నీవు తప్ప మరెవ్వరునూ ఈ మనుష్య లోకమున చూచి ఉండలేదు. నా అనుగ్రహము చేత నీవు చూడగలిగితివి. మరియు వేదాధ్యయనముచే, యజ్ఞాధ్యయములచే, దానములచే , అగ్నిహోత్రాది క్రియలచే, తపస్సులచే, నన్ను చూచుటకు సఖ్యము కాదు. అలాంటి దివ్య రూపాన్ని నువ్వు దర్శించావు.

**ఓం మా తే వ్యథా మా చ విమూఢభావో**
**దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।**







**వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం**
**తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥**

**49 (463)**

ఓ అర్జునా! భయంకరమైన నా విశ్వరూపమును చూచి భయపడనవసరం లేదు. కలత చెందనవసరం లేదు. నీవు నిర్భయంగా ఉండు. ప్రశాంతంగా ఉండు. నీవు కోరినట్లు నా ఈ  ఆ పూర్వ రూపమును చూడుము.

**సంజయ ఉవాచః-**

**ఓం ఇత్యర్జునం వాసుదేవ స్తథోక్త్వా**
**స్వకం రూపం దర్శయామాస భూయః ।**
**ఆశ్వాసయామాస చ భీతమేనం**







**భూత్వా పునస్సౌమ్యవపు ర్మహాత్మా ॥**

**50 (464)**

సంజయుడు చెప్పెను. ధృతరాష్ట్ర మహారాజా! ఈ విధముగా శ్రీకృష్ణుడు అర్జునునికి చెప్పి అర్జునుడు కోరినట్లుగా తన పూర్వ రూపాన్ని దర్శింపచేసాడు. మహాత్ముడైన శ్రీకృష్ణ మూర్తి మరల తన సౌమ్య రూపమును చూపి భయభ్రాంతులకు గురైన అర్జునుని ఓదార్చెను.

**ఓం దృష్ట్వేదం మానుషం రూపం**
**తవ సౌమ్యం జనార్ధన! ।**
**ఇదానీమస్మి సంవృత్త:**
**సచేతా: ప్రకృతిం గత: ॥**

**51 (465)**

జనార్ధన ! ఓ కృష్ణా !మీ యొక్క ప్రశాంతమైన ఈ మానవ

ఆకారమును చూసి ఇప్పుడు నా మనస్సు శాంతి వహించినది. మరియు నేను స్వస్థతను పొందితిని. నా చిత్తము ప్రశాంతంగా ఉంది.

**ఓం సుదుర్దర్శమిదం రూపం**
**దృష్టవానసి యన్మమ ।**
**దేవా! అప్యస్య రూపస్య**
**నిత్యం దర్శనకాజ్క్షిణః ॥**
**52 (466)**

శ్రీ భగవానుడు చెప్పెను. ఓ అర్జునా! నాయొక్క ఈ రూపమును నీవు ఇప్పుడు చూచితివో ఆరూపము మహా దుర్లభమైనది. దేవతలు కూడా నిత్యము ఆదర్శనము చేయాలని కోరు కుంటూ ఉంటారు.

**ఓం నాహం వేదైర్న తపసా**







**న దానేన న చేజ్యయా ।**
**శక్య ఏవం విధో ద్రష్టుం**
**దృష్టవానసి మాం యథా ॥**

**53 (467)**

ఓ అర్జునా! ఏ రీతిగా నీవు ఇప్పుడు చూచితివో అటువంటి రూపముగల నేను వేదములచే గాని, యజ్ఞములచే గాని, తపస్సుచే గాని ,దానముచే గాని, యజ్ఞముచే గాని, చూచుటకు సాధ్యపడదు.

**ఓం భక్త్యా త్వనన్యయా శక్య**
**అహమేవం విధోఽర్జున! ।**
**జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన**







ప్రవేష్టుం చ పరన్తప! ॥

**54 (468)**

అర్జునా ! ఈ విధమైన రూపము గల నేను అనన్య భక్తిచేత మాత్రమే యధాతథంగా మాత్రమే తెలుసుకోవాలన్న, దర్శించాలన్న ,ప్రవేశించాలన్న అనన్య భక్తి చేత మాత్రమే సాధ్యమవుతుంది.

ఓం మత్కర్మకృన్మత్పరమో
మద్భక్త స్సంగవర్జిత: ।
నిర్వైరస్సర్వభూతేషు
యస్స మామేతి పాణ్డవ! ॥

**55 (469)**

ఓ అర్జునా!:– ఎవరు నా కొరకే కర్మలను ఆచరించువాడు,

నన్నే పరమగతిగా నమ్మువాడు, నాయందే భక్తి గల వాడు, విషయసంగత్వము లేని వాడు, సర్వ ప్రాణుల యందు ద్వేషము(శత్రుత్వం) లేనివాడు నన్నే పొందుచున్నాడు

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు ,బ్రహ్మ విద్యా యాం, యోగశాస్త్రే, శ్రీ కృషార్జున సంవాదే విశ్వరూప సందర్శనయోగో నామ ఏకాదశోధ్యాయః.



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## పన్నెండవ అధ్యాయము

## భక్తి యోగము ..!

అర్జున ఉవాచ:-

ఓం ఏవం సతతయుక్తా యే
భక్తా స్త్వాంపర్యుపాసతే ।
యే చాప్యక్షర మవ్యక్తం
తేషాం కే యోగవిత్తమా: ॥

1 (470)

అర్జునుడు అడిగెను
ఈ ప్రకారముగా ఎల్లప్పుడును మీ యందే మనస్సును

నీకు విజయమును చేకూర్చునది సత్యము







నెలకొల్పినవారై ఏ భక్తులు మిమ్ముపాసించుచున్నారో,
మరియు ఎవరు ఇంద్రియ గోచరముగాని అక్షరపర
బ్రహ్మమును ధ్యానించుచున్నారో, ఆ యిరు తెగలవా
రిలో యోగమును బాగుగా నెఱిగిన వారె వరు?

**శ్రీ భగవాన్ ఉవాచ:-**

**ఓం మయ్యావేశ్య మనో యే మాం**
**నిత్యయుక్తా ఉపాసతే ।**
**శ్రద్ధయా పరయోపేతా:**
**తే మే యుక్తతమా మతా: ॥**

**2 (471)**

శ్రీ భగవానుడు పలికెను: నా యందు మనసును నిలిపి
నిరంతర దైవ చింతనా పరులై మిక్కిలి శ్రద్ధతో గూడు కొనిన







వారై ఎవరు నన్ను ఉపాసించు చున్నారో వారే ఉత్తమ
యోగులని నా అభిప్రాయము

ఓం యే త్వక్షరమనిర్దేశ్యం
అవ్యక్తం పర్యుపాసతే
సర్వత్రగమచిన్త్యం చ
కూటస్థ మచలం ధ్రువమ్ ॥
3 (472)

ఓం సంనియమ్యేన్ద్రియగ్రామం
సర్వత్ర సమబుద్ధయః ।
తే ప్రాప్నువన్తి మామేవ







**సర్వభూతహితే రతాః ॥**

**4 (473)**

ఎవరు ఇంద్రియములన్నిటిని బాగుగా నిగ్రహించి (స్వాధీన పరచుకొని) ఎల్లెడల సమభావముగలవారై, సమస్తప్రాణులకు హితమొనర్చుటయం దాసక్తిగల వారై, ఇట్టిదని నిర్దేశింప శక్యముకానిదియు, ఇంద్రియములకు గోచరముకానిదియు, చింతింపనలవికానిదియు, నిర్వికారమైనదియు, చలించనిదియు, నిత్యమైనదియు, అంతటను వ్యాపించియున్నదియు నగు అక్షరపరబ్రహ్మమును ధ్యానించుచున్నారో, వారు నన్ను పొందుచున్నారు.

**ఓం క్లేశో౽ధికతరస్తేషాం**

**అవ్యక్తాసక్తచేతసామ్ ।**







**అవ్యక్తా హి గతిర్దు:ఖం**
**దేహవద్భిరవాప్యతే ॥ 5 (474)**

అవ్యక్త (నిర్గుణ) పరబ్రహ్మమునం దాసక్తిగల మనస్సుగల వారికి (బ్రహ్మమందు నిష్ఠను బొందుటలో సగుణోపాసకులకంటే) ప్రయాస చాలా అధికముగనుండును. ఏలయనిన, నిర్గుణోపాసనా మార్గము దేహాభిమానముగలవారిచేత అతికష్టముగా పొందబడుచున్నది.

**ఓం యే తు సర్వాణి కర్మాణి**
**మయి సన్న్యస్య మత్పరా: ।**
**అనన్యేనైవ యోగేన**
**మాం ధ్యాయన్త ఉపాసతే ॥**
**6 (475)**







**ఓం తేషామహం సముద్ధర్తా**
**మృత్యుసంసారసాగరాత్ ।**
**భవామి న చిరాత్పార్థ!**
**మయ్యావేశిత చేతసామ్ ॥**

**7 (476)**

ఓ అర్జునా! ఎవరు సమస్తకర్మములను నాయందు సమర్పించి, నన్నే పరమగతిగ దలంచినవారై, అనన్యచిత్తముతో నన్నే ధ్యానించుచు ఉపాసించుదురో, నాయందు చిత్తమునుజేర్చిన అట్టివారిని మృత్యురూపమగు ఈసంసార సముద్రమునుండి నేను శీఘ్రముగా బాగుగాలేవదీయుచున్నాను.

**ఓం మయ్యేవ మన ఆధత్స్వ**





**మయి బుద్ధిం నివేశయ ।**
**నివసిష్యసి మయ్యేవ**
**అత ఊర్ధ్వం న సంశయః ॥**
**8 (477)**

నా యందే మనస్సును స్థిరముగా నిలుపుము. నా యందే బుద్ధిని ప్రవేశపెట్టుము. పిమ్మట నా యందే నివసింతువు. సందేహము లేదు.

**ఓం అథ చిత్తం సమాధాతుం**
**న శక్నోషి మయి స్థిరమ్ ।**
**అభ్యాసయోగేన తతో**
**మామిచ్ఛాప్తుం ధనఞ్జయ! ॥**
**9 (478)**

ఓ అర్జునా! ఒకవేళ ఆ ప్రకారము గా మనస్సు నా







యందు స్థిరముగా నిలుపుటకు నీకు శక్తిలేనిచో అంతటి అభ్యాస యోగముచే నన్ను పొందుటకు ప్రయత్నింపుము. (అభ్యాసముచే ఆ స్థితిని ఎట్లయినను సాధింపుమని భావము)

**ఓం అభ్యాసేఽప్యసమర్థోఽసి**
**మత్కర్మపరమో భవ ।**
**మదర్థమపి కర్మాణి**
**కుర్వన్సిద్ధి మవాప్స్యసి ॥**

**10 (479)**

ఒక వేళ అభ్యాసముచేయుటయందును నీవు అసమర్థుడవైతివేని నా సంబంధమైన కర్మలజేయుటంయందాసక్తిగలవాడవు కమ్ము. అట్లు నా కొరకు కర్మలను





జేయుచున్ననుగూడ నీవు మోక్షసిద్ధిని బడయగలవు.

**ఓం అథైతదప్యశక్తోఽసి**
**కర్తుం మద్యోగమాశ్రిత: ।**
**సర్వకర్మ ఫలత్యాగం**
**తత: కురు యతాత్మవాన్ ॥**

**11 (480)**

ఇక నన్ను గూర్చిన యోగము నవలంబించినవాడవై దీనినిగూడ నాచరించుటకు శక్తుడవుకానిచో అటు పిమ్మట నియమింపబడిన మనస్సుగలవాడవై సమస్త కర్మముల యొక్క ఫలమును త్యజించివేయుము.

**ఓం శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్**







**జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।**
**ధ్యానా త్కర్మఫలత్యాగ:**
**త్యాగా చ్ఛాన్తి రనన్తరమ్ ॥**

**12 (481)**

(వివేకముతో గూడని) అభ్యాసముకంటే (శాస్త్రజన్య) జ్ఞానము శ్రేష్ట మైనదికదా. (శాస్త్రజన్య) జ్ఞానము కంటే ధ్యానము శ్రేష్టమగుచున్నది. ధ్యానము (ధ్యానకాలమందు మాత్రము నిర్విషయముగనుండు మన:స్థితి) కంటే కర్మఫలమును విడుచుట (ప్రవృత్తినందు విషయదోషము లేకుండుట) శ్రేష్టమైయున్నది. అట్టి కర్మ ఫల త్యాగముచే శీఘ్రముగా (చిత్త) శాంతి లభించుచున్నది.

**ఓం అద్వేష్టా సర్వభూతానాం**
**మైత్ర: కరుణ ఏవ చ ।**







నిర్మమో నిరహంకార:

సమదు:ఖసుఖ: క్షమీ ॥

**13 (482)**

ఓం సంతుష్ట స్సతతం యోగీ

యతాత్మా దృఢనిశ్చయ: ।

మయ్యర్పితమనో బుద్ధి:

యో మద్భక్త స్స మే ప్రియ: ॥

**14 (483)**

సమస్త ప్రాణులయెడల ద్వేషము లేనివాడును, మైత్రి, కరుణగలవాడును, అహంకారమమకారములు లేని వాడును, సుఖద:ఖములయందు సమభావముగలవా డును, ఓర్పు గలవాడును, ఎల్లప్పుడు సంతృప్తితో







గూడియుండు వాడును, యోగయుక్తుడును, మనస్సును స్వాధీనపఱచుకొనినవాడును, దృఢ నిశ్చయముగలవాడును, నా యందు సమర్పింపబడిన మనోబుద్ధులు గలవాడును, నా యందు భక్తిగలవాడును ఎవడుకలడో, అతడునాకు ఇష్టుడు.

**ఓం యస్మాన్నోద్విజతే లోకో**
**లోకాన్నోద్విజతే చ యః ।**
**హర్షామర్ష భయోద్వేగైః**
**ముక్తో యస్స చ మే ప్రియః ॥**

**15 (484)**

ఎవనివలన ప్రపంచము (జనులు) భయమును బొందదో, లోకమువలన ఎవడు భయమును బొంద







డో, ఎవడు సంతోషము, క్రోధము, భయము, మనో వ్యాకులత మున్నగునవి లేకుండునో అట్టివాడు నాకు ఇష్టుడు.

**ఓం అనపేక్ష:శ్శుచిర్ధక్ష:**
**ఉదాసీనో గతవ్యథ: ।**
**సర్వారమ్భ పరిత్యాగీ**
**యో మద్భక్త స్స మే ప్రియ: ॥**

**16 (485)**

కోరికలు లేనివాడును, బాహ్యాభ్యంతర శుద్ధిగలవాడును, కార్యసమర్ధుడును, (సమయస్ఫూర్తి గలవాడును), తటస్తుడును, దిగులు (దు:ఖము) లేనివాడును, సమస్తకార్యములందు కర్తృత్వమును వదలి







నవాడును (లేక సమస్తకామ్యకర్మలను, శాస్త్రకర్మలను త్యజించినవాడును), నా యందుభక్తి గలవాడును, ఎవడు కలడో, అతడు నాకు ఇష్టుడు.

**ఓం యో న హృష్యతి న ద్వేష్టి**
**న శోచతి న కాంక్షతి ।**
**శుభాశుభ పరిత్యాగీ**
**భక్తిమాన్యస్సమే ప్రియః ॥**

**17 (486)**

ఎవడు సంతోషింపడో, ద్వేషింపడో, శోకమునుబొందడో, ఎవడు శుభాశుభములను వదలినవాడో అట్టి భక్తుడు నాకు ఇష్టుడు.







ఓం సమశ్శత్రౌ చ మిత్రే చ
తథా మానావమానయో: ।
శోతోష్ణసుఖదు:ఖేషు
సమస్సఙ్గవివర్జిత: ॥ **18 (487)**

ఓం తుల్యనిన్దాస్తుతిర్మౌనీ
సంతుష్టో యేన కేనచిత్ ।
అనికేత: స్థిరమతి:
భక్తిమాన్మే ప్రియో నర: ॥
**19 (488)**

శత్రువునందును, మిత్రునియందును, మానావమాన
ములందును, దేనియందును సంగము (ఆసక్తి,

మనస్సంబంధము) లేనివాడును, నిందాస్తుతులందు సమముగానుండువాడును, మౌనముతో నుండువాడును (లేక మననశీలుడును), దేనిచేతనైనను (దొరికిన దానితో) తృప్తినిబొందువాడును, నిర్దిష్టమగు నివాసస్థానము, లేనివాడును (లేక గృహాదులందాసక్తి లేని వాడును), నిశ్చయమగు బుద్ధిగలవాడును, భక్తితో గూడియుండువాడునగుమనుజుడు నాకు ఇష్టుడు.

**ఓం యే తు ధర్మ్యామృతమిదం**
**యథోక్తం పర్యుపాసతే ।**
**శ్రద్దధానా మత్పరమా**





## భక్తా స్తే౽తీవ మే ప్రియాః ॥

**20 (489)**

ఎవరైతే శ్రద్ధావంతులై, నన్నే పరమగతిగా నమ్మి (నాయందు ఆసక్తిగల వారై), ఈ అమృత రూపమగు (మోక్షసాధనమైన) ధర్మమును (ఇప్పుడు) చెప్పబడిన ప్రకారము అనుష్టించుదురో అట్టి భక్తులు నాకు మిక్కిలి ఇష్టులు.

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జునసంవాదే, భక్తియోగోనామ ద్వాదశోద్యాయః

**ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు..**